# మంత్రి అజయ్‌కి అభినందనలు

## బీఆర్ఎస్ సభ విజయవంతం పట్ల సీఎం హర్షం



ఖమ్మం కార్పొరేషన్, జనవరి 18, ప్రభాతవార్త

ఖమ్మం బుధవారం జరిగిన బీఆర్ఎస్ పార్టీ భారీ బహిరంగ సభ విజయవంతం అవ్వడం, సభకు లక్షలాది మంది ప్రజలు, పార్టీ శ్రేణులు హాజరుకవడం పట్ల ముఖ్యమంత్రి కేసీఆర్ హర్షం వ్యక్తం చేశారు. ఈ మేరకు మంత్రి పువ్వాడ అజయ్‌కుమార్‌కి సీఎం కేసీఆర్ ప్రత్యేకంగా ఫోన్ చేసి అభినందనలు తెలిపారు.

2లో...

ఖమ్మం - భద్రాద్రి కొత్తగూడెం
ప్రభాతవార్త
గురువారం 19, జనవరి 2023 16 పేజీలు

**ప్రభాతవార్త ప్రతినిధి, ఖమ్మం :** పోరాటాల పురిటిగడ్డ మరో సమరశంఖాన్ని పూరించింది. నిలువెల్లా చైతన్యాన్ని పుణికిపుచ్చుకున్న ఖమ్మం ఈసారి జాతీయ స్థాయిలో రణ నినాదం చేసింది. బీఆర్ఎస్ ఆవిర్భావానికి ఆతిథ్యమిచ్చిన ఖమ్మం నగర కీర్తి మరోమారు ఎల్లలు దాటింది. గతకాలపు పోరాట స్ఫూర్తిని గుర్తు చేస్తూ జాతీ య నేతల ప్రశంసలతో ఖమ్మం పులకించిపోయింది. బుధవారం ఖమ్మం వేదికగా జరిగిన బీఆర్ఎస్ ఆవిర్భావ సభకు నలుగురు ముఖ్యమంత్రులతో పాటు భారీగా జనం హాజరవడంతో మరో చరిత్ర ను సృష్టించుకుంది. నలుగురు ముఖ్యమత్రుల చేతుల మీదుగా నూతన



కలెక్టరేట్ కార్యాలయం ప్రారంభం కావడం కూడా ఖమ్మంకు దక్కిన అరుదైన గౌరవంగా చరిత్రలో నిలిచిపోయింది. బీఆర్ఎస్ ఆవిర్భావ సభలో పాల్గొన్న నేతలందరూ ఈ గడ్డ నుండే పోరుదారులు పడాలని ఆకాక్షించడం నాటి త్యాగాలను తడిమినట్లయింది. ఖమ్మం వేదికగా జరిగిన బీఆర్ఎస్ ఆవిర్భావ సభ విజయవంతం కావడంతో గులాబీ శ్రేణుల్లోనూ నూతనుత్తేజం వెల్లివిరిసింది.

2లో...

# ఖమ్మం వేదికగా.. కదనభేరి

- బీఆర్ఎస్ ఆవిర్భావ సభకు ఆతిథ్యమిచ్చిన ఖమ్మం
- మరోసారి ఎల్లలుదాటిన ఖమ్మం కీర్తి
- నలుగురు ముఖ్యమంత్రుల చేతుల మీదుగా కలెక్టరేట్ ప్రారంభం
- బీఆర్ఎస్ సభ విజయవంతంతో నేతల్లో నయా జోష్
- ఖమ్మం జిల్లాపై సీఎం వరాల జల్లు
- గ్రామ పంచాయతీలు, మున్సిపాలిటీలకు ప్రత్యేక నిధులు
- ఖమ్మంకు ప్రభుత్వ ఇంజినీరింగ్ కళాశాల మంజూరు
- మున్నేరుపై వంతెనకూ గ్రీన్ సిగ్నల్

## బీజేపీ ఇంటికి.. మేం ఢిల్లీకి

భారత జాతి విముక్తికే బీఆర్ఎస్

మెయిన్‌లో







2లో...

## దేశానికి కంటి వెలుగు ఆదర్శం

- ఢిల్లీ, పంజాబ్, కేరళ రాష్ట్రాలలో అమలు చేస్తామని ముఖ్యమంత్రుల హామీ
- 2వ విడత కంటి వెలుగు ప్రారంభించిన జాతీయ నేతలు

ఖమ్మం, జనవరి 18, ప్రభాతవార్త ః

2వ విడత కంటి వెలుగు కార్యక్రమాన్ని తెలంగాణ ముఖ్య మంత్రితో పాటు కేరళ, ఢిల్లీ పంజాబ్ ముక్యమంత్రులు పినరయి విజయన్, అరవింద్ కేజ్రీవల్, భగవంత్‌సింగ్‌మాన్‌తో పాటు



2లో...

## ఖమ్మం కలెక్టరేట్‌ను ప్రారంభించిన నలుగురు ముఖ్యమంత్రులు

**దేశ చరిత్రలో ఖమ్మం కలెక్టరేట్‌కు దక్కిన అరుదైన గౌరవం**

ఖమ్మం, జనవరి 18, ప్రభాతవార్త ః

ఖమ్మం సమీకృత కలెక్టరేట్‌ను తెలంగాణ ముఖ్యమంత్రి కేసీఆర్‌తో పాటు కేరళ, ఢిల్లీ, పంజాబ్ ముఖ్యమంత్రులు పినరాయ్ విజయన్, అరవింద్ కేజ్రివాల్, భగవంత్‌సింగ్ మాన్‌తో పాటు యూపీ

## ఖమ్మం వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్‌పర్సన్‌గా దోరేపల్లి శ్వేత



ఖమ్మం వ్యవసాయం, ప్రభాతవార్త:

ఖమ్మం వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్‌పర్సన్‌గా 58వ డివిజన్ మున్సిపల్ కార్పొరేటర్ దోరేపల్లి శ్వేత నియమితులైయ్యారు. 18 మందితో ఖమ్మం మార్కెట్ కమిటీ పాలకవర్గం ఖమ్మం మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్‌గ షేక్ అఫ్జల్, మార్కెట్ కమిటీ సభ్యులుగా గుండా ముత్తయ్య, జాటోతు సుందర్ సూర్య, మందా రామకృష్ణ, పాట్లపల్లి నాగరాజు, యాస రామారావు, నున్నా శ్రీనివాసరావు, మందడపు మాధవరావు, కుతుంబాక నరేష్, తాత వెంకటేశ్వర్లు, వంకాయలపాటి వెంకటలచ్చయ్య, పత్తిపాక రమేష్, దేవత అనిల్ కుమార్, ఖమ్మం అగ్రికల్చర్ అసిస్టెంట్ డైరెక్టర్, టేకులపల్లి పీఏసీఎస్ చైర్మన్ జిల్లా మార్కెటింగ్ అధికారి, ఖమ్మం మేయర్ సభ్యులుగా ఉంటారు.

# ఖమ్మం వేదికగా కదనభేరి

**(మొదటి పేజీ తరువాయి..)**

బుధవారం ఖమ్మం వేదికగా జరిగిన బీఆర్ఎస్ ఆవిర్భావ సభ విజయవంతమైంది. ప్రతిష్టాత్మకమైన ఈ సభకు బీఆర్ఎస్ ఖమ్మంను ఎంచుకోవడంతో దేశ స్థాయిలో మరోమారు ఖమ్మం పేరు మారుమోగిపోయింది. ఆవిర్భావ సభలా కాకుండా జాతీయ స్థాయి నేతలందరూ ఈ వేదిక నుండే కేంద్రంపై సమరశంఖం పూరించడంతో జిల్లా చరిత్రలో మరో పోరు పేజీ చేరినట్లయింది. ఈ కార్యక్రమంలో పాల్గొన్న ముఖ్యమంత్రులతో పాటు జాతీయ నేతలందరూ ఇక్కడి పోరాట స్ఫూర్తిని కొనియాడడం, ఖమ్మం కలెక్టరేట్‌ను అందరూ కలిసి ప్రారంభించడం అరుదైన గౌరవంగా స్థానికులు భావిస్తున్నారు. బీఆర్ఎస్ పార్టీ నేతలు ఆశించిన రీతిలోనే జనం ఈ సభకు భారీగా తరలించడంతో ఆ పార్టీ పుటల్లో కూడా ఇదో కీలక సభగా చేరిపోయింది. నలుగురు ముఖ్యమంత్రులతో పాఉట తెలంగాణ రాష్ట్ర కేబినేట్ మంత్రులంతా ఒకే వేదికపై కొలువుదీరడం, కంటివెలుగు రెండవ విడత కార్యక్రమం కూడా ఇక్కడి నుంచే ప్రారంభం కావడం ఖమ్మం కీర్తిని ఇనుమడింపజేశాయి. బీఆర్ఎస్ సభకు జనం భారీగా తరలివచ్చినా, నలుగురు ముఖ్యమంత్రులు ఒక్క రోజే కలిసి వచ్చినా ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు చోటుచేసుకోకుండా యావత్ పోలీస్ యంత్రాంగం ప్రశంసనీయ పాత్రను పోషించింది.

ఖమ్మం జిల్లాకు సీఎం కేసీఆర్ వరాల జల్లు

బీఆర్ఎస్ బహిరంగ సభలో తెలంగాణ సీఎం కేసీఆర్ ఖమ్మంలోని గ్రామ పంచాయతీలకు వరాలు ప్రకటించారు. ఖమ్మం జిల్లాలో 589 గ్రామ పంచాయతీలు ఉన్నాయని, ముఖ్యమంత్రి ప్రత్యేక నిధి నుంచి ప్రతి గ్రామానికి రూ.10లక్షలు మంజూరు చేస్తున్నామని సీఎం కేసీఆర్ ప్రకటించారు. పెద్దతండా, కల్లూరు, ఏదులాపురం, తల్లాడ, నేలకొండపల్లి 10వేల జనాభాకు మించి ఉండి, మేజర్ గ్రామ పంచాయతీలుగా ఉన్న గ్రామాలకు ఒక్కోదానికి రూ.10కోట్లు మంజూరుచేస్తున్నట్లు తెలిపారు. మున్సిపాలిటీలకు మధిర, వైరా, సత్తుపల్లికి తలా రూ.30 కోట్లు మంజూరు చేస్తున్నట్లు తెలిపారు. ఖమ్మంలో ప్రభుత్వం ఇంజినీరింగ్ కళాశాలను జేఎన్‌టీయూ ఆధ్వర్యంలో మంజూరు చేస్తామని ప్రకటించారు.

# దేశానికి కంటి వెలుగు ఆదర్శం

**(మొదటి పేజీ తరువాయి..)**

యూపీ మాజీ సీఎం అఖిలేష్ యాదవ్ సీపీఐ జాతీయ ప్రధాన కార్యదర్శి డీ రాజా ప్రారంభించారు. కలెక్టరేట్‌లో మొదట నేతలు ప్రారంబోత్సవం చేశారు. అనంతరం 2వ విడత కంటి వెలుగుకు శ్రీకారం చుట్టారు. ఈ సందర్భంగా కంటి వెలుగు లబ్దిదారులు ధరావత్ పిచ్చమ్మ, మందా అన్నపూర్ణ, రామనాథం, కోలం జ్యోతి, వెంకటేశ్వర్లు, షేక్ గౌసియాబేగంకు నేతలు పినరయి విజయన్, అరవింద్ కేజ్రీవాల్ భగవంత్ మాన్, సీఎం కేసీఆర్, అఖిలేష్ యాదవ్, డి రాజా కంటి అద్దాలను అందజేశారు. ఈ సందర్భంగా కంటి వెలుగు కార్యక్రమం గురించి జాతీయ నేతలకు వైద్య ఆరోగ్య శాఖ మంత్రి హరీశ్‌రావు, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతికుమారి వివరించారు. రాష్ట్రంలో అంధత్వాన్ని పూర్తి స్థాయిలో నిర్మూలించడంతో పాటు కళ్ళల్లో కాంతులు నింపాలనే లక్ష్యంతో సీఎం కేసీఆర్ ప్రభుత్వం కంటి వెలుగు కార్యక్రమానికి శ్రీకారం చుట్టిందన్నారు. తొలిసారిగా లక్షలాది మందికి కంటి పరీక్షలు నిర్వహించి అక్కడిక్కడే మందులు, కళ్ళద్దాలు అందజేస్తున్నట్లు తెలిపారు. సమస్య తీవ్రత ఆధారంగా ఆపరేషన్ల నిమిత్తం మరికొందరిని ప్రభుత్వ, ప్రైవేట్ దవాఖానాలకు సిఫారస్ చేయనున్నట్లు తెలిపారు.

తాజాగా 2వ విడతకు శ్రీకారం చుట్టింది. 2వ విడత కార్యక్రమం ప్రారంభం సందర్భంగా రాష్ట్ర వైద్యారోగ్య శాఖ యంత్రాంగం కొత్త కలెక్టరేట్‌లో విస్తృత ఏర్పాట్లు చేసింది. క్షేత్రస్థాయిలో కార్యక్రమం వివరాలు తెలిసేలా శిబిరాలను సిద్దం చేశారు. రిజిస్ట్రేషన్ ఆన్‌లైన్, కంటిపరీక్షలు, మందులు, కళ్ళద్దాలు పంపిణీకి సంబంధించిన టేబుల్స్‌ను స్టాల్స్ వారీగా నెలకొల్పారు. అనంతరం జరిగిన బహిరంగ సభలో తెలంగానలో చేపట్టిన కంటి వెలుగు కార్యక్రమం డిల్లీ, కేరళ, పంజాబ్ రాష్ట్రలలో



ప్రారంభిస్తామని ఆయా రాష్ట్రాల ముఖ్యమంత్రి వెల్లడించడం విశేషం. ఈ కార్యక్రమంలో దేశానికి ఆదర్శమని వారు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర మంత్రులు వేముల ప్రశాంత్‌రెడ్డి, తన్నీరు హరీష్‌రావు, పువ్వాడ అజయ్‌కుమార్, కొప్పుల ఈశ్వర్, ఇంద్రకరణ్‌రెడ్డి, మల్లారెడ్డి, శ్రీనివాస్‌గౌడ్, శ్రీనివాస్‌యాదవ్, ఎర్రబెల్లి దయాకర్‌రావు, గంగుల కమలాకర్, సత్యవతిరాథోడ్, నిరంజన్‌రెడ్డి, రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి, డిజీపీ అంజనీకుమార్, వైద్య ఆరోగ్య శాఖ ప్రిన్సిపల్ కార్యదర్శి రిజ్వీ, కమీషనర్ శ్వేతామహాంతి, వద్దిరాజు రవిచంద్ర, పార్ధసారధిరెడ్డి, మాలోతు కవిత, ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షులు వినోద్‌కుమార్, జిల్లా కలెవక్టర్ విపి గౌతమ్, పోలీస్ కమీషనర్ విష్ణు ఎస్ వారియర్, ఎమ్మెల్సీలు కల్వకుంట్ల కవిత, తాతా మధుసూదన్, పల్లా రాజేవ్వర్‌రెడ్డి, పాడి కౌశిక్‌రెడ్డి, ఎమ్మెల్యేలు సండ్ర వెంకటవీరయ్య, లావుడ్యా రాములునాయక్, మల్లు భట్టి విక్రమార్క, వనమా వెంకటేశ్వరరావు, హరిప్రియనాయక్, కందాల ఉపేందర్‌రెడ్డి, ఎమ్మెల్యేలు, డీసీసీబీ చైర్మన్ కూరాకుల నాగభూషణం, డీసీఎంఎస్ చైర్మన్ రాయల శేషగిరిరావు, అదనపు కలెక్టర్లు స్నేహలత మొగిలి, ఎన్ మధుసూదన్, ఖమ్మం మున్సిపల్ కమీషనర్ ఆదర్శ్ సురబి, శిక్షణా అసిస్టెంట్ కలెక్టర్ రాధిక గుప్తా, అదికారులు, ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

# ఖమ్మం కలెక్టరేట్‌ను ప్రారంబించిన నలుగురు ముఖ్యమంత్రులు

**(మొదటి పేజీ తరువాయి..)**

మాజీ ముఖ్యమంత్రి సీపీఐ జాతీయ నేత డి రాజా ప్రారంభోత్సవం చేశారు. అంతకు ముందు యాదాద్రి నుంచి హెలీకాప్టర్లలో ఖమ్మం చేరుకున్న ముఖ్యమంత్రులు, జాతీయ నేతలకు ఉమ్మడి ఖమ్మం జిల్లా నేతలు ఘన స్వాగతం పలికారు. అనంతరం అక్కడి నుంచి ఖమ్మం కలెక్టరేట్‌కు చేరుకున్నారు. సీఎం కేసీఆర్‌కు పోలీసులు గౌరవ వందనం సమర్పించారు. నూతనంగా నిర్మించిన కలెక్టరేట్ గురించి జాతీయ నేతలకు సీఎం కేసీఆర్ వివరించారు. ఆ తర్వాత కలెక్టరేట్ శిలాఫలాకన్ని ప్రారంభించారు. అనంతరం కార్యాలయంలో ప్రత్యేక పూజా కార్యక్రమాలు, సర్వమత ప్రార్ధనల్లో పాల్గొన్నారు. అనంతరం చాంబర్‌లో కలెక్టర్ వీపీ గౌతమ్‌ను కూర్చుండబెట్టి శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం కలెక్టరేట్‌లో ఫోటో ఎగ్జిబిషన్‌ను జాతీయ నేతలు తిలకించారు. సీఎం కేసీఆర్ కలెక్టరేట్ల నిర్మాణానికి సంబందించిన వివరాలు నేతలకు వివరించారు. పరిపాలనా సౌలభ్యం ప్రభుత్వ పాలనను ప్రజలకు మరింత చేరువ చేయాలనే ఉద్దేశ్యంతో రాష్ట్ర ఏర్పాటు తర్వాత సీఎం కేసీఆర్ కొత్త జిల్లాల్లో సమీకృత కలెక్టరేట్లను నిర్మించాలని భావించారు. ఆ తర్వాత భవన నిర్మాణ పనులకు శంకుస్ధాపన చేశారు. ఇప్పటికే పలు జిల్లాల్లో కార్యాలయాలు అందుబాటులోకి వచ్చాయి. మరికొన్ని పూర్తి కావచ్చాయి. ఇందులో భాగంగానే ఖమ్మం వైరా ప్రధాన రహదారి వి వెంకటాయపాలెం వద్ద తెలంగాణ సర్కారు నయా కలెక్టరేట్‌ను నిర్మించింది. వెయ్యి అడుగుల పెసింగ్, 11వందల అడుగుల లోతు ఉండేలా చేపట్టే ఖమ్మం సమీకృత కలెక్టరేట్‌ను రూ. 53.20కోట్ల వ్యయంతో నిర్మించింది. అన్ని వసతులతో అత్యంత సౌకర్యవంతంగా సమీకృత కలెక్టరేట్ రూపుదదిద్దుకున్నది. ఈ కార్యక్రమంలో రాష్ట్ర మంత్రులు వేముల ప్రశాంత్‌రెడ్డి, తన్నీరు హరీషఌవు, పువ్వాడ అజయ్‌కుమార్, కొప్పుల ఈశ్వర్, ఇంద్రకరణ్‌రెడ్డి, మల్లారెడ్డి, శ్రీనివాస్‌గౌడ్, శ్రీనివాస్‌యాదవ్, ఎర్రబెల్లి దయాకర్‌రావు, గంగుల కమలాకర్, సత్యవతిరాథోడ్, నిరంజన్‌రెడ్డి, రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన





కార్యదర్శి శాంతికుమారి, డిజీపీ అంజనీకుమార్, వైద్య ఆరోగ్య శాఖ ప్రిన్సిపల్ కార్యదర్శి రిజ్వీ, కమీషనర్ శ్వేతా మహంతి, సీఎంవో కార్యదర్శి స్మీతాసబర్వాల్, ఎంపీలు కేశవరావు, నామా నాగేశ్వరరావు, వద్దిరాజు రవిచంద్ర, పార్ధసారథిరెడ్డి, మాలోతు కవిత, ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షులు వినోద్‌కుమార్, జిల్లా కలెక్టర్ విపి గౌతమ్, పోలీస్ కమీషనర్ విష్ణుఎస్ వారియర్, ఎమ్మెల్సీ లు కల్వకుంట్ల కవిత, తాతా మధ/సూదన్, పల్లా రాజేశ్వర్‌రెడ్డి, పాడి కౌశికరెడ్డి, ఎమ్మెల్యేలు సండ్ర వెంకటవీరయ్య, లావుడ్య రాములునాయక్, మల్లు భట్టి విక్రమార్క, వనమా వెంకటేశ్వరరావు, హరిప్రియ నాయక్, కందాల ఉపేందర్‌రెడ్డి, ఎమ్మెల్యేలు, డీసీసీబీ చైర్మన్ కూరాకుల నాగభూషణం, డీసీఎంఎస్ చైర్మన్ రాయల శేషగిరిరావు, అదనపు కలెక్టర్లు స్నేహాలత మొగిలి, ఎన్ మధుసూదన్, ఖమ్మం మునిసిపల్ కమీషనర్ ఆదర్శ్ సురబి, శిక్షణా అసిస్టెంట్ కలెక్టర్ రాధిక గుప్తా, అధికారులు, ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

# అభినందనలు

**(మొదటి పేజీ తరువాయి..)**

తను హెలికాప్టర్ ద్వారా వీక్షించిన సమయంలోనూ కనుచూపు మేర జన సముద్రం కనిపించిందని సీఎం కేసీర్ కితాబు ఇచ్చారు. నిరంతరం పార్టీ నాయకులను, శ్రేణులను సమన్వయం చేస్తూ ముందుకు నడిపించి ప్రజలతో మమేకమైన మంత్రి పువ్వాడ అజయ్‌కుమార్‌ను ఈ సందర్భంగా సీఎం అభినందించారు. ఖమ్మం జిల్లా చరిత్రలో ఎన్నడూ లేని విధంగా కనీవిని ఎరుగని రీతిలో సభ నిర్వహించారన్నారు. దేశంలో ప్రతిపక్ష ఐక్య పోరాటానికి బీఆర్ఎస్ పార్టీ కేంద్ర బిందువుగా నిలిచిందని, దానికి ఖమ్మంలో జరిగిన సభనే ఒక సూచికని జాతీయ రాజకీయాల్లో బీఆర్ఎస్ ప్రకంపనలు సృష్టించనుండగా, ఖమ్మం సభ ఆ భూకంప కేంద్రంగా మారిందని సీఎం కేసీఆర్ పేర్కొన్నారు.

## అధికారులకు ఇబ్బందులు ఉంటే దృష్టికి తీసుకురావాలి

### జిల్లా కలెక్టర్ కె. శశాంక



**మహబూబాబాద్, జనవరి 18, ప్రభాతవార్త:**
జిల్లా వివిధ శాఖల అధికారులకు నూతనంగా ఏర్పాటుచేసుకున్న కార్యాలయాల నుండే కార్యకలాపాలు కొనసాగించే విధంగా చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ కె. శశాంక అన్నారు. బుధవారం జిల్లా కేంద్రంలోని కలెక్టర్ కార్యాలయంలో వివిధ శాఖల జిల్లా అధికారులతో సమావేశం నిర్వహించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ప్రతి శాఖకు కలెక్టరేట్ కార్యాలయంలో గదులు కేటాయించడం జరిగిందని ఏమైనా సమస్యలు ఉన్నట్లయితే తన దృష్టికి తీసుకురావాలన్నారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్లు అభిలాష అభినవ్, ఎం. డేవిడ్, ట్రైనీ కలెక్టర్, వివిధ శాఖల జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## క్యాంపులలో అన్నివసతులు కల్పించాలి

### విధుల్లో అలసత్వం వహిస్తే సహించేది లేదు

### జిల్లా కలెక్టర్‌సిహెచ్.శివలింగయ్య

**జనగామ టౌన్, జనవరి18 ప్రభాతవార్త :**
కంటివెలుగు కార్యక్రమంలో భాగంగా నిర్వహించే క్యాంపులలో అన్నివసతులు కల్పించాలని, వచ్చిన వారికి ఎలాంటి ఇబ్బందులు లేకుండా సేవలు అందించాలని జిల్లా కలెక్టర్ సిహెచ్.శివలింగయ్య అధికారులను ఆదేశించారు. బుధవారం జిల్లా కలెక్టర్ సిహెచ్.శివలింగయ్య అదనపు కలెక్టర్ ప్రఫుల్ దేశాయ్‌తో కలిసి నేడు (గురువారం) జరగబోయే కంటి వెలుగుల కార్యక్రమం నిర్వహణపై జనగామ పట్టణంలోని సాంఘిక సంక్షేమశాఖ, బాణాపురంలోని క్యాంపులను సందర్శించి పరిశీలించారు. ఈసందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ తెలంగాణ ప్రభుత్వం కంటివెలుగులకు అత్యంత ప్రాముఖ్యతను కల్పిస్తూ నిర్వహిస్తున్న ఈ కార్యక్రమం నేటినుంచి పూర్తిస్థాయిలో వైద్యపరీక్షలు నిర్వహించి సంబంధిత వారికి కళ్లజోళ్లు అందించాలని తెలిపారు. విధుల్లో అలసత్వం వహిస్తే సహించేది లేదని, క్యాంపులలో అన్నివసతులు కల్పించాలని వచినచన వారికి ఎలాంటి ఇబ్బందులు లేకుండా సేవలు అందించాలని అధికారులను ఆదేశించారు. క్యాంపులు నిర్వహణకు ఇపనపటికే ఆహ్వానాలు పంపించామని, ప్రజల్లో పూర్తి అవగాహన ప్రచారం కల్పించామని, బ్యానర్లు వివిధ సామాజిక మాధ్యమాల ద్వారా ప్రచారం చేశామన్నారు. క్యాంపుల విజయవంతానికి మండలస్థాయికి ఒక జిల్లా అధికారిని ప్రత్యేకంగా నియమించి ఎలాంటి ఇబ్బందులు లేకుండా అన్ని ఏర్పాట్లు పూర్తి చేశామని ఆయన అన్నారు. తనిఖీలలో జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ ఎ.మహేందర్, ఆర్‌డీవో మధుమోహన్, మున్సిపల్ కమిషనర్ రజిత, కంటివెలుగు ప్రోగ్రాం అధికారి డాక్టర్ కె.భాస్కర్, జనగామ తహసీల్దార్ రవీందర్,క్యాంపుల నిర్వహణ సిబ్బంది పాల్గొన్నారు.

## ఉద్యోగుల హాజరు నమోదు పకడ్బందిగా నిర్వహించాలి

**భూపాలపల్లి, జనవరి 18, ప్రభాతవార్త**
జిల్లాలో వివిధ శాఖలలో పనిచేసే ప్రభుత్వ ఉద్యోగులు, అధికారుల హాజరు వివరాలు పకడ్బందిగా నమోదు చేయాలని జయశంకర్ భూపాలపల్లి జిల్లా కలెక్టర్ భవేశ్‌మిశ్రా అధికారులను ఆదేశించారు. ప్రభుత్వ ఉద్యోగుల పనితీరు, సాధించాల్సిన లక్ష్యాలు, ప్రజలకు అందించే సేవలు తదితర అంశాలపై బుధవారం జిల్లా అధికారులతో కలెక్టర్ కార్యాలయంలో సమీక్ష నిర్వహించారు. జిల్లాలో పలు శాఖలలో పనిచేస్తున్న అధికారులు సకాలంలో విధులకు హాజరు కావటం లేదని, విధుల పట్ల నిర్లక్ష్యం చేస్తున్నారని తన దృష్టికి వచ్చిందని, నూతన సంవత్సరం నుండి ప్రతి ఉద్యోగి బయోమెట్రిక్ యాప్ ద్వారా హాజరును నమోదు చేసుకోవాలని ఆదేశించారు. ఈ సమావేశంలో కలెక్టరేట్ ఏవో మహేష్‌బాబు, ఈడి ఎం శ్రీకాంత్ పాల్గొన్నారు.

## ఈ-శ్రాం కార్డు మెగా క్యాంప్

**సత్తుపల్లి, జనవరి 18, (ప్రభాతవార్త):**

మండల పరిధిలోని రేజర్ల గ్రామ పంచాయతీ కార్యాలయంలో సర్పంచ్ జక్కుల ప్రభాకర్ ఆధ్వర్యంలో ఈ -శ్రాం కార్డు మెగా కార్యక్రమాన్ని నిర్వహిం చారు. కేంద్ర ప్రభుత్వం నిరుపేదలైనటువంటి భవన నిర్మాణ కార్మికులు మరియు నిరుపేదలైనటువంటి వారికి ప్రతి ఏటా రూ. 50 చెల్లించినట్లయితే ఆకస్మికంగా కార్మికులు మృతి చెందినట్లయితే వారి కుటుంబాలకు ప్రభుత్వం రూ. 2 లక్షలు భీమా సౌకర్యం కల్పిస్తుందని సత్తుపల్లి అసిస్టెంట్ లేబర్ ఆఫీసర్ ఏసుపాదం మరియు సర్పంచ్ జె. ప్రభాకర్‌రావులు ఈ పథకం గురించి గ్రామస్తులకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో జూనియర్ అసిస్టెంట్ శ్రీనివాసరావు, పాల్గొన్నారు.



## రైలు కిందపడి వృద్ధుని ఆత్మహత్య

**మధిర,జనవరి 18, (ప్రభాతవార్త :**

కుటుంబ కలమాలు ఆర్థిక ఇబ్బందులుతో మానసిక ఆందోళనకు గురైన ఓ వృద్ధుడు బుధవారం ఉదయం గూడ్స్ రైలు కిందపడి ఆత్మహత్యకు పాల్పడ్డాడు. ఇందుకు సంబందించి మధిర జీఆర్పీ పోలీస్ స్టేషన్ హెడ్ కానిస్టేబుల్ వేణుగోపాల్‌రెడ్డి తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి. బుధవారం ఉదయం 11గంటల ప్రాంతంలో కెఎం.నెం.5త38/38.40, మధిర రైల్వే స్టేషన్‌లో మధిర నుండి విజయవాడ వపుకు వెళ్లే మెయిన్ డౌన్ లైన్‌పై వెల్తున్న గూడ్స్ రైలుబండి కిందపడి కొణిజర్ల మండలం, తుమ్మలపల్లి గ్రామానికి చెందిన రౌంటె వీరయ్య (77) ఆత్మహత్యకు పాల్పడ్డాడు. తనకు ఉన్న వ్యక్తిగత కారణాలు వల్ల రైలుబండి కింద పడి తృహత్య



చేసుకున్నాడని మృతుని కుటుంబ సభ్యులు తెలిపినట్లు సిహెచ్పి తెలిపారు. ఈ విషయాన్ని తెలుసు కొని హుటాహుటిన సంఘటన స్థలాన్ని చేరుకొని పంచనామ నిర్వహించి మృతదేహాన్ని వవ పంచనామ నిమిత్తం మధిర సీహెచ్సికి తరలించినట్లు ఆయన తెలిపారు. ఈ సంఘటనకు సంబందించి ఖమ్మం ఎస్పై భాస్కర్‌రావు కేసు నమోదు చేయగా మధిర హెడ్ కానిస్టేబుల్ ఎస్ వేణుగోపాల్‌రెడ్డి కేసు దర్యాప్తు చేస్తున్నారు.

## ఘనంగా ఎన్టీఆర్ వర్ధంతి వేడుకలు

**కామేపల్లి, జనవరి 18 (ప్రభాతవార్త):**

తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపక అధ్యక్షులు, రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి స్వర్గీయ నందమూరి తారకరామారావు వర్ధంతి వేడుకలను కామేపల్లి మండలంలో బుధవారం ఘనంగా నిర్వహించారు.మండల పరిధిలోని కామేపల్లి, ఊట్కూర్, తాళ్ళగూడెం, కొత్త లింగాల, జాస్తిపల్లి తదితర గ్రామాల్లో వేడుకలను తెలుగు తమ్ముళ్లు నిర్వహించారు.ఈ సందర్భంగా ఎన్టీఆర్ చిత్రపటానికి, విగ్రహాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు.ఎన్టీర్ హాయాంలో జరిగిన అభివృద్ధిని



చాటిచెప్పారు.నందమూరి ఆశయ సాధనకు కృషి చేస్తామన్నారు.మండల కేంద్రమైన కామేపల్లిలో అన్నదాన కార్యక్రమం కూడా నిర్వహించారు.ఈ వర్ధంతి వేడుకల్లో టీడీపీ రాష్ట్ర, జిల్లా, మండల నాయకులు తోటకూరి శివయ్య, అజ్మీర హరినాయక్, కిలారి కృష్ణయ్య, ములకలపల్లి నాగేశ్వరరావు, నల్లమోతు రంగారావు, హుస్సేన్ తదితరులు పాల్గొన్నారు.

# కేసీఆర్ సభకు భారీగా తరలివెళ్ళిన బీఆర్ఎస్ శ్రేణులు





**కామేపల్లి, (ప్రభాతవార్త):**

తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్‌రావు ఖమ్మం పట్టణంలో బుధవారం ప్రతిష్ఠాత్మకంగా నిర్వహించిన బీఆర్ఎస్ భారీ మహసభకు కామేపల్లి నుండి ఆ పార్టీ నాయకులు, కార్యకర్తలు, ప్రజాప్రతినిధులు, అనుబంధ సంఘాల బాధ్యులు, అభిమానులు, వివిధ వాహనాల్లో భారీగా తరలివెళ్ళారు.పార్టీ జెండాలు, బ్యానర్లను చేతపట్టి గ్రామాల్లో ప్రదర్శన నిర్వహించిన అనంతరం ఖమ్మం సభకు తరలివెళ్ళారు.తరలివెళ్లిన వారిలో పార్టీ జిల్లా, మండల బాధ్యులు అంతోటి అచ్చయ్య, ధనియాకుల హన్మంతరావు, సర్పంచ్ అజ్మీర రాందాస్‌నాయక్, అజ్మీర రాజునాయక్, ముత్తిబోయిన రామ్మూర్తి, గ్రామ శాఖ అధ్యక్షులు కన్నమాల రాంబాబు, గండమాల చందర్‌రావు, గండమాల రమేష్, అజ్మీర కుమార్, మేదర శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.అదే విధంగా శ్రీరామనగర్, హరిచంద్రపురం, ఆర్‌కె పురం, పింజరమడుగు గ్రామాల నుండి సర్పంచ్ గుగులోత్ దేవి, జి.భావనాయక్, అజ్మీర బన్సీలాల్, హేమ్లానాయక్, శ్రీను నాయక్ తదితరులు ఉన్నారు.

## మోటార్ సైకిళ్ళ ఢీ: ఇరువురికి తీవ్ర గాయాలు

**కామేపల్లి, (ప్రభాతవార్త):**

కామేపల్లి మండలం ముచ్చర్ల క్రాస్ రోడ్డు వద్ద రెండు బైకులు ఎదురెదురుగా వచ్చి ఢీ కొట్టిన సంఘటన బుధవారం రాత్రి చోటు చేసుకుంది.అందుకు సంబంధించిన వివరాలు స్థానికులు కథనం మేరకు ఇలా ఉన్నాయి.గార్ల మండలానికి చెందిన పుల్లకొండ అక్షిత్ ఖమ్మం నుంచి బీఆర్ఎస్ మీటింగ్ అనంతరం ఇంటికి వెలుతుండగా ఇల్లందు నుంచి మోటార్ సైకిల్‌పై ఖమ్మం వెలుతున్న గొర్రె జయంత్ మోటార్ సైకిళ్లు ఎదురెదురుగా వచ్చి ఢీ కొన్నాయి.ఈ సంఘటనలో ఇద్దరికి తలకి బలమైన గాయాలైయ్యాయి.గాయపడిన వారి ఇరువురికి కామేపల్లి 108 ఈఎంటి బొల్లు లింగమూర్తి, పైలెట్ రాయల రామారావులు ప్రాథమిక చికిత్స నిర్వహించి మెరుగైన వైద్యం కోసం ఖమ్మం



ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు.గొర్రె జయంత్‌ది కొయచిలక గ్రామం అని తెలిపారు.

## మోహన్‌రెడ్డి కుటుంబాన్ని పరామర్శించిన ఎమ్మెల్యే

**కామేపల్లి, జనవరి 18 (ప్రభాతవార్త):**

మద్దులపల్లి గ్రామానికి చెందిన బిఆర్ఎస్ నేత సామ మోహన్‌రెడ్డి కుటుంబాన్ని ఇల్లందు ఎమ్మెల్యే బానోత్ హరిప్రియ బుధవారం పరామర్శించారు.మోహన్‌రెడ్డి మాతృమూర్తి మృతి చెందటంతో వారి కుటుంబాన్ని పరామర్శించారు.ఆమె మృతి పట్ల తీవ్ర సంతాపాన్ని కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతిని వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు ధనియాకుల హన్మంతరావు, రైతు సమన్వయ కమిటీ అధ్యక్షులు అంతోటి అచ్చయ్య, కోట మైసమ్మ దేవస్థానం చైర్మన్ మల్లెంపాటి శ్రీనివాస్‌రావు, బీసీ సెల్ మండల అధ్యక్షులు వెంకటస్వామి, మండల ప్రధాన కార్యదర్శి గుండ్ల రవిబాబు, ఉప సర్పంచ్ బత్తుల పుల్లయ్య, జాస్తిపల్లి గ్రామ శాఖ అధ్యక్షులు ఏర్రబోయిన బసవయ్య పాల్గొన్నారు.

# నేరాలు-దారుణాలు

## మంగ్యానాయక్ మృతి తీరని లోటు



**కామేపల్లి, జనవరి 18 (ప్రభాతవార్త):**

మండలం లోని ఒడ్డుగూడెం సీనియర్ కాంగ్రెస్ నాయకులు భూక్యా మంగ్యానాయక్ మృతి తీరని లోటు అని టిపిసిసి ప్రధాన కార్యదర్శి రామ్‌రెడ్డి గోపాల్‌రెడ్డి అన్నారు.బుధవారం నిర్వహించిన సంతాప కార్యక్రమంలో పాల్గొని మంగ్యానాయక్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళ్లు అర్పించారు. .ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ అధ్యక్షులు గింజల నర్సింహరెడ్డి, జడ్పీటీసీ సభ్యులు బానోత్ వెంకట్‌ప్రవీణ్ కుమార్ నాయక్, మండల ఉపాధ్యక్షులు రెడబోతు గోపిరెడ్డి, వర్కింగ్ ప్రెసిడెంట్ దమ్మాలపాటి సత్యనారాయణ, ఎంపీటీసీ సభ్యులు నల్లమోతు లక్ష్మయ్య, మాలోత్ శంకర్ నాయక్, మండల యువజన కాంగ్రెస్ అధ్యక్షులు దేవుర్ల రామకృష్ణ, బీసీ సెల్ మండల అధ్యక్షులు చల్ల మల్లయ్య, మండల సీనియర్ కాంగ్రెస్ నాయకులు కీసర నర్సింహరెడ్డి, సంధ్ర వెంకటయ్య, భూక్యా లాలూనాయక్, కన్న.బోయిన శ్రీనివాస్, దూదుకూరి శేషయ్య, సిరిపురం రవి, తిరుపయ్య, యువజన కాంగ్రెస్ నాయకులు మాలోత్ బాపుసింగ్, ధరావత్ బాబు, నాగేశ్వరరావు, లావుడ్యా వినోద్, భూక్యా సీతారాములు, ఆలోత్ మోహన్,మాలోత్ ప్రేమ్‌కుమార్ పాల్గొన్నారు.

## అక్రమ అరెస్టులతో కాంగ్రెస్ గెలుపును అడ్డుకోలేరు



**కామేపల్లి, జనవరి 18 (ప్రభాతవార్త):**

అక్రమ అరెస్టులతో కాంగ్రెస్ గెలుపును అడ్డుకోలేరని మండల కాంగ్రెస్ అధ్యక్షులు గింజల నర్సింహరెడ్డి, ఎంపీటీసీ నల్లమోతు లక్ష్మయ్య బుధవారం అన్నారు.ఖమ్మం పట్టణంలో సీఎం కేసీఆర్ సభ దృష్ట్యా మండలానికి చెందిన కాంగ్రెస్ నాయకులను పోలీసులు ముందస్తుగా అరెస్టులు చేసి స్టేషన్‌కి తరలించారని అన్నారు. .రానున్న ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వాన్ని ఏర్పాటు చేస్తుందని తెలిపారు.ఈ కార్యక్రమంలో యువజన కాంగ్రెస్ మండల అధ్యక్షులు దేవుర్ల రామకృష్ణ. కిసాన్ సెల్ అధ్యక్షులు వరికోళ్ళ సైదులు, బీసీ సెల్ మండల అధ్యక్షులు చల్ల మల్లయ్య, ఇల్లందు నియోజకవర్గ జనరల్ సెక్రటరీ ముక్తి సాంబశివరావు, కామేపల్లి మండల యువజన కాంగ్రెస్ నాయకులు నల్లమోతు వెంకటనర్సయ్య, మాలోతు బావుసింగ్, దొడ్డ వేణు, మాలోత్ ప్రేమ్‌కుమార్, నాగరాజు, గండు సాగర్, లావుడ్యా వినోద్ పాల్గొన్నారు.

### అక్రమ అరెస్టులు అమానుషం

కాంగ్రెస్ పార్టీ నాయకులు,కార్యకర్తలు,ప్రజాప్రతినిధులు,అనుబంధ సంఘాల బాధ్యులను ఖమ్మంలో సిఎం కెసిఆర్ సభ దృష్ట్యా పోలీసులు ముందస్తుగా అక్రమంగా అరెస్టులు చేయడం అమానుషమని టిపిసిసి ప్రధాన కార్యదర్శి రామ్‌రెడ్డి గోపాల్‌రెడ్డి బుధవారం అన్నారు. బీఆర్ఎస్ పార్టీ సభకు వస్తున్నటువంటి పక్క రాష్ట్ర ముఖ్యమంత్రులు ముందు ప్రజా సమస్యల గురించి కాంగ్రెస్ శ్రేణులు ఎక్కడ వీరిని నిలదీస్తారో అన్న భయంతో ఇలాంటి సిగ్గుమాలిన చర్యలకు పాల్పడిందని విమర్శించారు. .అక్రమ అరెస్టులు, నిర్బంధాలను పట్ల ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు.

## సీఎం కేసీఆర్ దిష్టిబొమ్మ దగ్ధం

ముచ్చర్లలో ఎన్‌డీ ఆధ్వర్యంలో సిఎం కేసీఆర్ దిష్టిబొమ్మను బుధవారం దగ్ధం చేశారు.కేసీఆర్ ఖమ్మం పర్యటన సందర్భంగా న్యూడెమోక్రసీ రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు ఆవునూరి మధు,జిల్లా కార్యదర్శి మందుల రాజేంద్రప్రసాద్, మరికొంత మంది నాయకులను అక్రమంగా అరెస్టు చేయడాన్ని నిరసిస్తూ దిష్టిబొమ్మను దగ్ధం చేశారు. కోలా లక్ష్మీనారాయణ మాట్లాడుతూ ఉమ్మడి ఖమ్మం జిల్లా వ్యాప్తంగా అక్రమంగా అరెస్టు చేసిన నాయకులను వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేశారు .నక్సలైట్ల ఏజెండా తమ ఏజెండా అని ప్రకటించి గద్దెనెక్కిన కేసీఆర్ విప్లవకారులను అక్రమంగా నిర్బందించడం దుర్మార్గమైన చర్య అన్నారు.అక్రమ అరెస్టులను ప్రజలు, ప్రజాస్వామిక వాదులు, మేధావులు వ్యతిరేకించాలని కోరారు.




## బీటీపీఎస్ కాంట్రాక్టు కార్మికుల సమస్యలు వెంటనే పరిష్కరించాలి

**-సామాజిక కార్యకర్త కర్నే రవి**

*మణుగూరు, ప్రభాతవార్త, జనవరి18:*



భద్రాద్రి థర్మల్ పవర్ స్టేషన్(బీటీపీఎస్) కాంట్రాక్టు కార్మికుల సమస్యలు వెంటనే పరిష్కరించాలని సామాజిక కార్యకర్త కర్నే రవి అన్నారు. ఆయన బుధవారం బీటీపీఎస్‌లో పని చేస్తున్న కాంట్రాక్టు కార్మికులతో ప్రత్యేక సమావేశం నిర్వహించారు. కాంట్రాక్టు కార్మికుల పిల్లలకు విద్య, వైద్యం అందించాలన్నారు. సరైన సమయంలో కాంట్రాక్టర్ కార్మికులకు వేతనాలు ఇవ్వడంలేదని, సకాలంలో ఇచ్చేలా యాజమాన్యం చర్యలు తీసుకోవాలన్నారు. శ్రమకు తగిన ప్రతిఫలం ఇవ్వాలని లేని పక్షంలో పెద్ద ఎత్తున ఆందోళనలు నిర్వహిస్తామని హెచ్చరించారు. కాంట్రాక్టర్లు, కార్మికుల పట్ల నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని, ఈఎస్ఐ, పీఎఫ్ సౌకర్యాలు కల్పించాలన్నారు. ఈ కార్యక్రమంలో కాంట్రాక్టు కార్మికులు, తదితరులు పాల్గొన్నారు.

## అక్రమ అరెస్టులు హేయమైన చర్య

**-బీఎస్పీ పినపాక నియోజకవర్గ అధ్యక్షులు ఇర్పా రవికుమార్**

*మణుగూరు, ప్రభాతవార్త, జనవరి18:*



రాష్ట్ర ముఖ్యమంత్రి కేసీఆర్ ఖమ్మం పర్యటన నేపథ్యంలో పోలీసులు బీఎస్పీ నాయకులను అక్రమంగా అరెస్టులు చేయడం హేయమైన చర్య అని బీఎస్పీ పినపాకి నియోజకవర్గ అధ్యక్షులు ఇర్పా రవికుమార్ అన్నారు. ఆయన బుధవారం విలేకరులతో మాట్లాడారు. కరాటే క్లాసులు చెప్పడానికి వచ్చిన తనను పోలీసులు నడిరోడ్డుమీద అరెస్టు చేసి పోలీసు స్టేషన్‌కు తరలించారని, అక్రమ అరెస్టులు చేయడంపై ఆయన మండిపడ్డారు. ప్రశ్నించే గొంతుకలను నొక్కేస్తున్నారని, అక్రమ అరెస్టులతో ఉద్యమాలు అడ్డుకోలేరని, రానున్న ఎన్నికల్లో బీఆర్ఎస్ ప్రభుత్వానికి తగిన గుణపాఠం ప్రజలు చెప్పేందుకు సిద్దంగా ఉన్నారని అన్నారు. ప్రతి ఒక్కరూ అక్రమ అరెస్టులు తీవ్రంగా ఖండించాలని ఆయన కోరారు.

## ఘనంగా ఎన్‌టీఆర్ 27వ వర్ధంతి

*అశ్వాపురం,జనవరి18,ప్రభాతవార్త.*

తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపకులు నందమూరి తారక రామారావు 27వ వర్ధంతిని బుధవారం పార్టీ మండల అధ్యక్షుడు తుళ్ళూరి ప్రకాష్‌రావు ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. మండలకేంద్రంలో వున్న ఎన్‌టీఆర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా తుళ్ళూరి మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీ ఏర్పాటుచేసిన ఆరు మాసాలలోనే ఎన్‌టీఆర్ అధికారం చేపట్టడమే కాక 2రూపాయాలకు కిలో బియ్యం, పట్వారి వ్యవస్థ రద్దు, మండలాల ఏర్పాటు, ఆస్థిలో మహిళలకు సమానహక్కు లాంటి పథకాలతో ప్రజలగుండెల్లో స్థిర స్థాయిగా నిలిచి పోయారన్నారు. పార్టీ నాయకులు ముప్పారపు సత్యనా రాయణ, కూరపాటి శ్రీనివాసరావు, తుళ్ళూరి వీరన్న, ప్రకాష్‌రావు, బెట్టి బాబూరావు సహాయ, సహకారాలతో వెయ్యిమందికి అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు ఎంతో ఉత్సాహంగా పాల్గొన్నారు.

# అత్యంత ఉత్సాహంగా ఖమ్మంకు తరలిన గులాబి శ్రేణులు

*మణుగూరు, ప్రభాతవార్త, జనవరి18:*



పినపాక నియోజకవర్గం నుండి ఖమ్మంలో ముఖ్యమంత్రి కేసీఆర్ అధ్యక్షతన జరిగిన బీఆర్ఎస్ పార్టీ తొలి ఆవిర్భావ సభకు ప్రభుత్వ విప్, పినపాక ఎమ్మెల్యే, బీఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షులు రేగా కాంతారావు ఆధ్వర్యంలో బుధవారం అత్యంత ఉత్సాహంగా గులాబి శ్రేణులు తరలారు. మణుగూరు పట్టణంలో అంబేద్కర్ సెంటర్ నందు ప్రభుత్వ విప్ రేగా జెండా ఊపి కార్యకర్తలు వెళ్తున్న బస్సులు ప్రారంభించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ భారత రాష్ట్ర సమితితోనే గుణాత్మకమైన మార్పు సాధ్యమని, ఈ తరుణంలో తెలంగాణ ప్రజలు బీఆర్ఎస్ వెంట నడవాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. ఖమ్మంలో బీఆర్ఎస్ బహిరంగ సభకు నియోజకవర్గం నుండి పెద్ద సంఖ్యలో ప్రజాప్రతినిధుల, పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, పార్టీ అనుబంధ కార్మిక సంఘాల నాయకులు, మణుగూరు ఏరియా టీబీజీకేఎస్ నాయకులు, ప్రజలు తరలి వెళ్లినందుకు సంతోషంగా ఉందన్నారు. ప్రజల ఆశీస్సులతో సీఎం కేసీఆర్ ఎనిమిదిన్నర ఏళ్ల పాలనలో సంక్షేమ అభివృద్ధిలో తెలంగాణను నెంబర్-1గా నిలిపారన్నారు. ప్రజాప్రతినిధులు, పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## ఎన్టీఆర్‌కు ఘన నివాళి

*మణుగూరు, ప్రభాతవార్త, జనవరి18:*

మణుగూరు మండలం సమితిసింగారం గ్రామంలో సర్పంచ్ బచ్చల భారతి ఆధ్వర్యంలో బుధవారం ఎన్టీఆర్ 27వ వర్ధింతి ఘనంగా నిర్వహించారు. తొలుత ఎన్టీఆర్ చిత్రపటానికి పూల మాల వేసి ఘనంగా నివాళి అర్పించారు. అనంతరం ఆమె మాట్లాడుతూ తెలుగుజాతి గొప్పదనాన్ని చాటి చెప్పిన మహోన్నతమైన వ్యక్తి స్వర్గీయ నందమూరి తారకరామారావు అన్నారు. నిరుపేదలకు అనేక సంక్షేమ పథకాలు అమలు చేసి ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర అభివృద్ధికి పాటుపడిన యుగపురుషుడు ఎన్టీఆర్ అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో తాతా మధవి లత, వట్టం నారాయణ, వాసిరెడ్డి చలపతిరావు, కూచిపూడి బాబు, పసునూరి కృష్ణ, యార్లగడ్డ రాజా, చావా రామారావు, శ్రీదేవి, సుబ్బారెడ్డి, నర్సింహా, పసునూరి సీత, సరిత, రమా, మేదరమెట్ల శ్రీను, నాగేశ్వరరావు, సుమేష్, శంకర్, శ్రీను, గోపాల్, పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## బిఆర్ఎస్ బహిరంగ సభకు తరలిన పార్టీ శ్రేణులు

**-వాహనాలకు జెండా ఊపి**

**ప్రారంభించిన పార్టీ అధ్యక్షుడు, ఎంపీపీ**

*పినపాక ప్రభాతవార్త:*

భారత రాష్ట్ర సమితి ఆవిర్భావ సభ ఖమ్మంలో బుధవారం నిర్వహించిన నేపథ్యంలో మండలం నుంచి బిఆర్ఎస్ శ్రేణులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా కార్యకర్తల వాహనాలకు జెండా ఊపి బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు పగడాల సతీష్‌రెడ్డి, ఎంపీపీ గుమ్మడి గాంధీ ప్రారంభించారు. అనంతరం మండల అధ్యక్షుడు మాట్లాడుతూ.. తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి నూతన రాష్ట్రం ఏర్పడిన తర్వాత రాష్ట్ర అభివృద్ధికి బడుగు బలహీన వర్గాల అభివృద్ధికి దేశంలో ఎక్కడా లేనటువంటి సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టి దేశంలోనే తెలంగాణ రాష్ట్రాన్ని అభివృద్ధిలో ముందంజలో ఉంచారని అన్నారు. టిఆర్ఎస్ పార్టీని దేశవ్యాప్తంగా విస్తరింపజేసి బిఆర్ఎస్ పార్టీ జాతీయ అధ్యక్షుడు కేసీఆర్ దేశ ప్రజలకు సేవచేసే దృఢ సంకల్పంతో నడుంబిగించారని అన్నారు. బిఆర్ఎస్ అధ్యక్షుడు కేసీఆర్ సారధ్యంలో దేశ రాజకీయాల్లో పెను మార్పులు జరుగుతున్నాయని భవిష్యత్తులో బిఆర్ఎస్ పార్టీ కేంద్రంలో ప్రభుత్వం ఏర్పాటు చేయడం ఖాయమని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ గుమ్మడి గాంధీ, జడ్పిటిసి దాట్ల సుభద్రాదేవి, వాసుబాబు, ఆత్మకమిటీ చైర్మన్ పొనుగోటి భద్రయ్య, పిఎసిఎస్ అధ్యక్ష ఉపాధ్యక్షులు రవిశేఖర్‌వర్మ, బత్తుల వెంకటరెడ్డి, రైతు సమన్వయ సమితి అధ్యక్షుడు దొడ్డ శ్రీనివాసరెడ్డి, సీనియర్ నాయకులు భవాని శంకర్, వాసుబాబు, కొండేరు రాము, శ్రీరామ్, వెంకట నర్సా రెడ్డి, వెంకటేశ్వరరెడ్డి, బుల్లిబాబు, సూరి, మండలంలోని బిఆర్ఎస్ ప్రజాప్రతినిధులు పార్టీ క్షేత్రస్థాయి కార్యవర్గ సభ్యులు, కార్యకర్తలు, అభిమానులు తదితరులు పాల్గొన్నారు.



## ప్రతిపక్ష నాయకుల ముందస్తు అరెస్టులు దుర్మార్గం

*అశ్వాపురం,జనవరి18,ప్రభాతవార్త.*



రాష్ట్ర ముఖ్యమంత్రి కేసీఆర్ బుధవారం ఖమ్మంలో నిర్వహించ తలపెట్టిన బహిరంగసభ సజావుగా సాగేందుకు ప్రతిపక్ష పార్టీ నాయకులను ముందస్తు అరెస్టుచేయడం దుర్మార్గమని మండల కాంగ్రెస్, బీజేపీ నాయకులు విమర్శించారు. ఈ సందర్భంగా బీజేపీ రాష్ట్ర నాయకులు, అగ్రికల్చర్ రైస్ రీసెర్చ్ మేనేజ్‌మెంట్ కమిటి మెంబర్ ముస్కు శ్రీనివాసరెడ్డి మాట్లాడుతూ ఎన్నికలముందు కేసీఆర్ ఇచ్చిన హామీలను నెరవేర్చలేదని ప్రతిపక్షాలు నిలదీస్తాయనే ఉద్ధశ్యంతో అధికారపార్టీ ముందస్తు అరెస్టులకు పాల్పడుతుందని అన్నారు. ప్రజాస్వామ్యాన్ని ఖూనీచేస్తూ కేసీఆర్ నియంత పాలన కొనసాగిస్తున్నారని, వచ్చే ఎన్నికలలో ప్రజలు కేసీఆర్‌కు తగిన గుణపాఠం చెపుతారని అన్నారు. ముందస్తు అరెస్టయిన వారిలో బీజేపీ మండల అధ్యక్షులు తాటిపాముల ఐలయ్య, మండల కార్యదర్శి కోలా భాస్కర్, కిసాన్ మోర్చా మండల అధ్యక్షులు కొల్లు లింగారెడ్డి, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు గాదె కేశవరెడ్డి, మండల అధ్యక్షులు ఒరుగంటి బిక్షమయ్య వున్నారు.

## కంటి వెలుగుకు సర్వం సిద్ధం

**నేటి నుండి శిబిరాలు ప్రారంభం**

*కరకగూడెం,ప్రభాతవార్త:*

కరకగూడెం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో నేటి నుంచి తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న రెండోవిడత కంటివెలుగు కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించేందుకు పంచాయతీ అధికారులు అన్ని ఏర్పాట్లు పూర్తి చేసినట్లు డా.దుర్గా నరేష్ తెలిపారు...తెలంగాణ రాష్ట్రంలో లాంఛనంగా 18 న ముఖ్యమంత్రి ప్రారంభించగా నేటి నుంచి జిల్లాలోని అన్ని మండలాల్లో కంటి వెలుగు కార్యక్రమం ప్రారంభం కానున్న విషయం తెలిసిందే. కరకగూడెం మండలంలో కంటివెలుగు అరవైరెండు రోజులు రోజులు నిర్వహిస్తారు. మండలంలో 16 పంచాయతీలకు గాను మొత్తం 7,668 మందికి లబ్దిదారులకు కంటి పరీక్షలు నిర్వహించి అవసరమైనవారికి కళ్లజోళ్లు ఇవ్వనున్నారు. రోజుకు 3 వందల మందిని పరీంక్షించనున్నట్లు అధికారులు తెలిపారు. ఇందుకు సంబందించిన పరికరాలు కరకగూడెం ఆసుపత్రికి చేరుకున్నాయని డా.నరేష్ ఈ కారక్రమాన్ని ఎంపీడీవొ శ్రీను ఎంపీవొలు పర్యవేక్షిస్తున్నట్లు ఆయన తెలిపారు.



# మధిరలో ప్రభుత్వ ఇంజనీరింగ్ కళాశాలను ఏర్పాటు చేయండి

-ప్రజా సమస్యలు పరిష్కరించాలని సీఎం కేసీఆర్ భట్టి వినతి-కంటి వెలుగు ప్రారంభ వేడుకకు హాజరైన భట్టి విక్రమార్క





మధిర, జనవరి 18, ప్రభాతవార్త : చారిత్రాత్మక ప్రాధాన్యత కలిగిన మధిర నియోజకవర్గంలో ప్రభుత్వ ఇంజనీరింగ్ కళాశాలను ఏర్పాటు చేయాలని ముఖ్యమంత్రి కేసీఆర్‌ను సీఎల్పీ నేత మల్లు భట్టి విక్రమార్క కోరారు. ఉమ్మడి ఖమ్మం జిల్లాలో పరిష్కరించ బడకుండా ఉన్న పలు సమస్యల పై రాష్ట్ర ముఖ్యమంత్రి కేసీఆర్‌కు సీఎల్పీ నేత మల్లు భట్టి విక్రమార్క వినతిపత్రం అందజేశారు. బుధవారం ఖమ్మంలో జరిగిన సమీకృత కలెక్టరేట్ భవన సముదాయ ప్రారంభోత్సవంతో పాటు 2వ విడత కంటి వెలుగు కార్యక్రమం ప్రారంభ వేడుకకు హాజరైన భట్టి విక్రమార్క ముఖ్య మంత్రికి ఈ మేరకు విన్నవించారు. ప్రధానంగా అనాధిగా అడవి ప్రాంతాన్ని నమ్ముకొని పోడు వ్యవసాయ చేస్తున్నటువంటి రైతులకు 2004లో కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం తీసుకొచ్చినటువంటి అటవి భూమి రక్షణ చట్టం ద్వారా వారు సాగుచేస్తున్న భూమికి పట్టాలు తక్షణమే లబ్ధిదారులకు అందజేయాలన్నారు. అలాగే ఇటీవల జరిగిన భూమి సర్వే అవకతవకలను సరిచేయవల్సి నటువంటి అవసరం ఉన్నదన్నారు. గడిచిన ఎన్నికల్లో ప్రభుత్వం ఇచ్చినటువంటి హామీ మేరకు 2పడకల గదుల ఇండ్ల నిర్మాణం ఆశించిన స్థాయిలో లేదు. తక్షణమే ఖమ్మం జిల్లాకు 2పడకల గదుల ఇండ్లు మంజూరు చేయాలని కోరారు. గతంలో సెల్ఫ్ హెల్ప్ గ్రూపులకు మధిర ప్రాంతంలో మహిళలు ఆసకర్తిచూపిన ఇందిరమ్మ డైరి స్కీమ్‌ను విస్తృత ప్రాతిపదికన మంజూరు చేయాలని కోరారు. సింగరేని బొగ్గుగనుల్లో 51శాతం వాటా కలిగిన రాష్ట్రప్రభుత్వం దానిపై అజమాయిషి వహించి బొగ్గుగనులను ప్రైవేటీకరణ చేస్తున్నటువంటి కేంద్ర నిర్ణయాన్ని రాష్ట్రప్రభుత్వం చొరవ చూపించి ప్రైవేటీకరణను అడ్డుకోవాలని కోరారు. ప్రతి ఉమ్మడి జిల్లాకు రాష్ట్రంలో యూనివర్శిటీని మంజూరు చేసిన క్రమంలో ఖమ్మం జిల్లా కూడా యూనివర్శిటీని మంజూరు చేయాలని కోరారు. మధిర శాసన సభ నియోజకవర్గానికి ప్రాముఖ్యతను కల్పిస్తూ ప్రభుత్వ ఇంజనీరింగ్ కళాశాలలను మధిరలో ఏర్పాటు చేయాలని కోరారు. రాష్ట్ర విభజనలో హక్కుగా పొందినటువంటి బయ్యారం ఉక్కుఫ్యాక్టరిని మంజూరు చేయించి తక్షణమే సంబంధిత పనులు ప్రారంభించి జిల్లా ప్రజల కలలు నేరవేర్చాలని కోరారు. ధరణి సమస్యలు తక్షణమే పరిష్కరించి పాసుపుస్తకాలు అందజేయుటకు రెవిన్యూ అధికారులను ఆదేశించాలన్నారు. జర్నలిస్టులకు, అర్హులైన పేదలకు ఇండ్ల ప్లాట్లు మంజూరు చేయాలన్నారు. ఈ అంశాలు జిల్లా ప్రజల ఆకాంక్షలు వీటితో ముడిపడిఉన్నాయని, ప్రాధాన్యత కలిగినటువంటి సమస్యలుగా మిగిలి ఉన్న వీటిని సహృదయంతో మీరు పరిశీలించి వీటిపై తగినంత త్వరలో నిర్ణయం తీసుకొని ఖమ్మం జిల్లా ప్రజల ఆకాంక్షలు నేరవేర్చాలని ఆశిస్తున్నట్లు భట్టి విక్రమార్క సీఎంకు అందజేసిన వినతిపత్రంలో కోరారు. ఈ కార్యక్రమంలో భట్టి విక్రమార్క పాల్గొనడం ఆయనను ముఖ్యమంత్రి స్వయంగా ఆలింగనం చేసుకొని సభ కార్యక్రమాలకు హాజరైన ఢిల్లీ, పంజాబ్, కేరళ ముఖ్యమంత్రులకు పరిచయం చేయడం రాజకీయంగా మారింది. ప్రజా సమస్యలపై మధిర నియోకవర్గంతో పాటు జిల్లాకు చెందిన ప్రజాప్రతినిధిగా ప్రతిపక్ష నాయకునిగా భట్టి విక్రమార్క బాధ్యతాయుతమైన పాత్రను నిర్వహించాలని కాంగ్రెస్ వర్గాలు పేర్కొన్నారు.




## మధిర మున్సిపాలిటీకి రూ. 30కోట్లు కేటాయింపు

### కేసీఆర్‌కు కృతజ్ఞతలు తెలిపిన చైర్‌పర్సన్ మొండితోక లత



మధిర, జనవరి 18, ప్రభాతవార్త : మధిర మున్సిపాలిటీకి రూ. 30కోట్లు అభివృద్ధి కోసం కేటాయింపు పట్ల ముఖ్యమంత్రి కేసీఆర్‌కు చైర్ పర్సన్ మొండితోక లత జయాకర్ కృతజ్ఞతలు తెలిపారు. బుధవారం ఖమ్మంలో జరిగిన టీఆర్ఎస్ ఆవిర్భావ సభలో సీఎం జిల్లాలోని మున్సిపాలిటీలకు ఖమ్మం కార్పొరేషన్‌కు మరో 5మండలాలకు ప్రత్యేక అభివృద్ధి నిధులు మంజూరు చేయడం అభినందనీయమని ఆమె అన్నారు. ఇప్పటికే మధిర నియోజకవర్గంపై సీఎం కేసీఆర్ ప్రత్యేక దృష్టి సారించాలని ఆ క్రమంలో పలు అభివృద్ధి కార్యక్రమాలకు కొనసాగుతున్నాయని ప్రస్తుతం కేటాయించిన మరో రూ. 30కోట్లతో మధిర రూపురేఖలు మారబోనున్నాయని ఆమె తెలిపారు. మధిర నియోజకవర్గం ఇన్‌చార్జి లింగాల కమల్ చొరవతో రాష్ట్ర మంత్రి వర్యులు పువ్వాడ జఅయ్‌కుమార్, ఖమ్మం ఎంపీ నామ నాగేశ్వరరావు, ఎమ్మెల్సీ తాత మధుసూదన్ తోడ్పాటు సహకారంతో మధిర అభివృద్ధికి బాటలు పడుతున్నాయని పేర్కొన్న ఆమె వీరందరికి కృతజ్ఞతలు తెలిపారు.

## సమాచార హక్కు చట్టం ప్రెసిడెంట్‌గా సుధాకర్



నల్లబెల్లి, జనవరి 18, ప్రభాతవార్త : మండలంలోని రేలకుంట గ్రామ సమాచార హక్కు చట్టం ప్రెసిడెంట్‌గా ఇదే గ్రామానికి చెందిన దికొండ సుధాకర్‌ను నియమించినట్లు ఉమ్మడి వరంగల్ జిల్లా ప్రెసిడెంట్ జట్టబోయిన విద్యాసాగర్ ఆదేశాల మేరకు నియోజకవర్గ ప్రెసిడెంట్ హింగోలి అశోక్‌రావు పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఎన్నికైన సుధాకర్ మాట్లాడుతూ తనపై నమ్మకంతో ఇంతటి బాధ్యతను అప్పగించిన రాష్ట్ర, జిల్లా కమిటీ, జిల్లా అధ్యక్షుడు బూర్ల శ్రావణ్‌కు కృతజ్ఞత తెలుపడంతో పాటు ప్రజలకు అందుబాటులో ఉండి ప్రజా చైతన్యం చేపట్టడంతో పాటు సమాచార హక్కు చట్టంతో ప్రజలకు అండగా ఉంటానని ఆయన పేర్కొన్నారు. ఇందులో మేడిపల్లి సుధాకర్, అడ్డ సతీష్, అనుముల నరేష్, కళ్యాణ్, రాజు, తదితర సభ్యులు పాల్గొన్నారు.

# రాష్ట్ర కేంద్ర ప్రభుత్వ విధానాలను ఎండకట్టాలి



నర్సంపేట, జనవరి 18, ప్రభాతవార్త : మాటలతో కోటలు కడుతూ, అరచేతిలో స్వర్గం చూపిస్తూ, ప్రజా వ్యతిరేక విధానాలను అవలంభిస్తున్న రాష్ట్ర కేంద్ర ప్రభుత్వాలను ప్రజల్లో ఉండకట్టడానికి కాంగ్రెస్ నాయకులు పిలుపునిచ్చారు. పార్టీ ఎన్నికల్లో భాగంగా మాజీ శాసన సభ్యులు దొంతి మాధవరెడ్డి ఆదేశానుసారం నర్సంపేట పట్టణ కమిటి అధ్యక్షుడు బత్తిని రాజేందర్ ఆధ్వర్యంలో బుధవారం 19వ డివిజన్ కార్యకర్తల సమావేశం జరిగింది. ముఖ్య అతిథులుగా పాల్గొన్న టిపిసిసి మెంబర్ పెండెం రామానంద్, నర్సంపేట నియోజకవర్గ కన్వీనర్ తక్కెలపల్లి రవీందర్‌రావు, మున్సిపల్ ఫ్లోర్‌లీడర్ వేముల సాంబయ్యగౌడ్, మాజీ వైస్ ఎంపిపి చింతల సాంబరెడ్డి మాట్లాడుతూ ఎన్నికల సంవత్స రంలోకి వచ్చామని, ప్రతి కాంగ్రెస్ కార్యకర్త టిఆర్ఎస్ బిజెపి పార్టీలకు బుద్ది చెప్పేలా అనునిత్యం ప్రజల మధ్యలో ఉంటూ ప్రజా మద్దతు కూడకట్టాలన్నారు. నూతన కమిటీలు పార్టీ అభివృద్ధికి దోహదపడాలన్నారు. ఈ కార్యక్రమంలతో అధ్యక్షులు కాట రగు, ఉపాధ్యక్షులుగా చింతల క్రాంతి, మేడబోయిన రాజు, ప్రధాన కార్యదర్శిగా గొలువల గోపి, సహాయ కార్యదర్శిగా పుట్టపాక వీరస్వామి, కొలువుల స్వామి, చింతల కార్తిక్, గుండు రవిరాజ్, కోశాధికారి కీసరి రాజీవ్, సభ్యులు సబ్బని శ్రీను, కొలువుల ఎల్లయ్య, కులువురు రాంబాబు, కొలువుల అనిల్, చింతల శ్రీనివాస్, చింతల సుధాకర్, తాటికొండ మరిబాబు, ఎదరబోయిన రాజు, ముఖ్య సలహాదారులుగా పూరేటి రాములు, కీసరి వెంకటేశ్వర్లు, చిలువేరు రవీందర్, పెండెం రమేష్, బోయిన లక్ష్మినారాయణ, యూత్ కమిటీ అధ్యక్షులుగా కొండి రాజేష్, ఉపాధ్యక్షులుగా రాధారావు కోటి, ప్రధాన కార్యదర్శిగా కొలువుల పవన్, సహాయ కార్యదర్శిగా సబ్బని శివ, కోశాధికారి గుడికందుల వినోద, సభ్యులుగా కొలువుల రాజు, బన్నీ గణపతి, కొలువుల అరుణ, కొలువుల శివ, ముఖ్య సలహాదారులుగా కాట అఖిల్, కాట రాహుల్, సబ్బని పవన్‌లను ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ ములుకల వినోద సాంబయ్య, మాజీ ఎంపిటిసి కాట ప్రభాకర్ మాజీ వార్డు సభ్యులు గాజుల రమేష్, పార్టీ నాయకులు వేముల సారంగం, రామగోని శ్రీను, నిమ్మలబోయిన మొగిళి, ములుకల మనీష్, బోయిన మహేష్ తదితరులు పాల్గొన్నారు.

## చెన్నకేశవస్వామి జాతర హుండి లెక్కింపు



చెన్నారావుపేట, జనవరి 18, ప్రభాతవార్త : మండలంలోని లింగగిరి గ్రామంలో గల శ్రీలక్ష్మిచెన్నకేశవస్వామి జాతర హుండి లెక్కింపు బుధవారం చేపట్టారు. సంక్రాంతి పర్వదినాన్ని పురస్కరించుకొని స్వామివారి జాతర వైభవంగా కొనసాగింది. కాగా గ్రామ సర్పంచ్ మాదారపు భాస్కర్, జడ్పిటిసి పరకాల లక్ష్మిరాజన్న, ఉపసర్పంచ్ రాజశేఖర్, ఆర్టీసి డ్రైవర్ చీకటి వెంకన్నల ఆధ్వర్యంలో హుండి లెక్కింపు చేపట్టారు. ఈ లెక్కింపుపై పొద్దంతా ఇరు వర్గాల మధ్య వాగ్వివాదం జరిగినట్లు తెలుస్తోంది. అనంతరం గ్రామ ప్రజాప్రతినిధులు, గ్రామ పెద్దలు, ఆలయ కమిటి సభ్యుల సమన్వయంతో సాయంత్రం వేళ లెక్కింపు కొనసాగించారు. ఈ లెక్కింపులో రూ.1,41,219 వచ్చినట్లు వారు పేర్కొన్నారు. గత ఏడాది జరిగిన జాతరతో పోల్చుకుంటే సుమారు 22 వేలు అధికంగా వచ్చాయన్నారు. జాతర నాటి నుండి ముగింపు పూర్తి కావడంతో వారు సంతోషం వ్యక్తం చేసి ఊపిరిపీల్చుకున్నారు. ఏదేమైనా అందరి సహకారంతోనే జాతర విజయవంతమైందన్నారు. భక్తుల సంఖ్య కూడా గత ఏడాది కంటే ఎక్కువ సంఖ్యలో తరలివచ్చి దర్శనం చేసుకున్నారన్నారు.

## బిజెపిలో పలువురి కార్యకర్తల చేరిక

చెన్నారావుపేట, జనవరి 18, ప్రభాతవార్త : మండలంలోని కాల్‌నాయక్‌తండా గ్రామం నుండి పలువురు కార్యకర్తలు, యువకులు, బుధవారం బిజెపిలో చేరారు. ఈ మేరకు ఆ పార్టీ జిల్లా నాయకులు డాక్టర్ గోగుల రాణా ప్రతాప్‌రెడ్డి వారందరికి శాలువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశాభివృద్ధి బిజెపితోనే సాధ్యమవుతుందన్నారు. కేంద్రంలోని నరేంద్రమోడి సారథ్యంలో చేపట్టిన అభివృద్ధి సంక్షేమ పథకాలకు ప్రజలు ఆకర్షితులు అవుతున్నారన్నారు. గ్రామ స్థాయి నుండి పార్టీ భలోపేతానికి ప్రతి ఒక్కరు పాటుపడాలన్నారు. ఎలాంటి విభేదాలు ఉన్న పక్కనపెట్టి పనిచేయాలన్నారు. పార్టీలో చేరిన వారిలో గుగులోతు రాకేష్, లావుడ్య నాగరాజు, గుగులోతు అంజి, బానోతు మహేందర్, ప్రశాంత్, సాగర్, ప్రకాష్, పవన్‌కళ్యాణ్, నగేష్, సంతోష్ తదితరులు ఉన్నారు.




# బహిరంగ సభకు తరలిన టీబీజీకేఎస్ నాయకులు





**కొత్తగూడెం, జనవరి 18 - ప్రభాతవార్త:** ఖమ్మంలో జరిగే సీఎం కేసీఆర్ బహిరంగ సభకు టీబీజీకేఎస్ ఏరియా ఉపాధ్యక్షుడు ఎండీ రజాక్ ఆధ్వర్యంలో భారీగా తరలి వెళ్లారు. ఎమ్మెల్సీ, టీబీజీకేఎస్ గౌరవ అధ్యక్షురాలు కల్వకుంట్ల కవితక్క, స్థానిక ఎమ్మెల్యే వనమా వెంకటేశ్వరరావు, టీబీజీకేఎస్ రాష్ట్ర అధ్యక్షుడు వెంకట్రావ్‌ల ఆదేశాల మేరకు టీబీజీకేఎస్ నాయకులు, కార్యకర్తలంతా ప్రత్యేక వాహనాల్లో తరలి వెళ్లారు. ఈ ర్యాలీని జెడ్పీ వైస్ చైర్మన్ కంచర్ల చంద్రశేఖర్‌రావు జెండా ఊపి ప్రారంభించారు. ఉద్యమ సింహమైన కేసీఆర్ దేశ ప్రజల అభ్యున్నతే లక్ష్యంగా టీఆర్ఎస్ పార్టీని బీఆర్ఎస్‌గా స్థాపించి జాతీయ రాజకీయాల్లో చక్రం తప్పి మతోన్మాద శక్తుల నుంచి దేశాన్ని రక్షించడానికి ప్రజలందరికీ తెలంగాణ తరహా పాలన అందించే దిశగా ఖమ్మం నడిబొడ్డున సమర శంఖరావం పూరించడం శుభపరిణామం అని అన్నారు. ఈ కార్యక్రమంలో గోపు కుమారస్వామి, చిలక రాజయర్య, గౌస్, సత్తార్‌పాషా, చెరిపల్లి నాగరాజు, శనిగరపు కుమార్, శంకర్, నటరాజ్, సుద్దాల నరసింగం, శేఖర్‌బాబు, మురాద్, గుండా రాయలింగు, మోహన్‌రెడ్డి, జల్లి కిరణ్, నిమ్మల రాజేశ్వరరావు, సకినాల సమ్మయ్య, మాధవ్, లింగాల జోసెఫ్, బాలేరు, వెజ్జాల శ్రీనివాస్, కొమరయ్య, వల్లాల శంకర్, చిరంజీవి, దేవేందర్, కలవల శ్రీనివాస్, వల్లాల రాజేశం, అంతడపుల శివ, చిన్ని, చిట్టిబాబు, రాజేష్, నాగేశ్వరరావు, పోచం శ్రీనివాస్, రవి, భరత్, శ్రీనివాస్‌రెడ్డి, హానకోజ్ రాజు, చంద్రమోహన్‌లు పాల్గొన్నారు.

## సీఎం సభకు ముందస్తు అరెస్టులు

**పాల్వంచ క్రైం, జనవరి 18 - ప్రభాతవార్త:**



ముఖ్యమంత్రి కేసీఆర్ ఖమ్మం జిల్లాలో జరగబోయే బీఆర్ఎస్ సభకు వస్తున్న సందర్భంగా టీపీసీసీ జనరల్ సెక్రటరీ ఎడవల్లి కృష్ణను పాల్వంచ పోలీసులు అరెస్టు చేసి పోలీస్ స్టేషన్‌కు తరలించారు. కేసీఆర్ సభకు ప్రజా ప్రతినిధులు, ప్రజలను తరలించినట్లు తమను పోలీసులు స్టేషన్‌కు తరలించడం విడ్డూరంగా ఉందని ఆయన అన్నారు. కేసీఆర్ ప్రభుత్వం బంగారు పరిపాలన అందిస్తే కాంగ్రెస్ నాయకులకు భయపడటం ఎందుకని, తమను అక్రమ అరెస్టులు చేయించడం ఏంటని ఆయన ప్రశ్నించారు. పోలీస్ వ్యవస్థ కూడా నియంత కేసీఆర్‌కు తగ్గట్టుగానే వ్యవహరిస్తుందని ఆయన మండిపడ్డారు. అరెస్టు అయిన వారిలో ఎడవల్లితో పాటు పాల్వంచ బీసీ సెల్ పట్టణ అద్యక్షుడు చారి, మల్లం వెంకన్న, చంద్రగిరి సత్యనారాయణలు ఉన్నారు.

## కలెక్టర్‌ను కలిసిన పాల్వంచ విలేఖరులు

**పాల్వంచ, జనవరి 18 - ప్రభాతవార్త:**



జిల్లా కలెక్టర్ దురిశెట్టి అనుదీప్‌ను పాల్వంచ ప్రింట్ అండ్ ఎలక్ట్రానిక్ మీడియా ప్రతినిధులు మర్యాద పూర్వకంగా కలిశారు. పుష్పగుచ్ఛాన్ని అందించారు. విలేఖరుల సమస్యలు పరిష్కరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ప్రెస్‌క్లబ్ అధ్యక్షుడు కొండలరావు, నరసింహారావు, నాగేశ్వరరావు, అబ్బురాం, రజాక్, వెంకటనారాయణ, రిపోర్టర్ పుల్లారావు, శ్రీనివాసరావులు పాల్గొన్నారు.

## పాల్వంచ మండలంలో ఘనంగా ఎన్‌టీఆర్ వర్ధంతి

**పాల్వంచ టౌన్, జనవరి 18 - ప్రభాతవార్త:**



తెలుగువారి ఆధుర్యడు విశ్వ విఖ్యాత నట సార్వభౌముడు నందమూరి తారక రామారావు వర్ధంతి సందర్భంగా బుధవారం ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పిం చారు. పాల్వంచ మండలం పాండురంగాపురం గ్రామ పంచాయతీ కొత్త రామారావు ఆధ్వర్యంలో నిర్వహించిన నందమూరి తారక రామారావు 27వ వర్ధంతిని ఘనంగా నిర్వహించారు. మిల్లు రమేష్, కొత్త రామారావు, కాంతారావు, బొల్లెపల్లి గడ్డం లింగయ్య, రెడ్డిబోయిన సతీష్, జక్కుల శ్రీశైలం పాల్గొన్నారు.

## టీడీపీ ఆధ్వర్యంలో ఎన్టీఆర్ వర్ధంతి

**కొత్తగూడెం, జనవరి 18 - ప్రభాతవార్త:**



టీడీపీ అధినేత, దివంగత మాజీ ముఖ్యమంత్రి ఎన్‌టీఆర్ వర్ధంతిని బుధవారం టీడీపీ పార్టీ జిల్లా నాయకుడు కనుకుంట్ల కుమార్ ఆధ్వర్యంలో నిర్వహించారు. కొత్తగూడెం 7హిల్స్‌లో ఉన్న ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో కాపా కృష్ణమోహన్, కోటయ్య, ఆనంద్, సందీప్, రవికుమార్, కల్యాణం లక్ష్మీపతి, అన్వర్, ఎం.సురేష్, రమణారావు తదితరులు పాల్గొన్నారు.

## ఖమ్మంకు తరలిన గులాబి శ్రేణులు

**పరకాల, జనవరి 18, ప్రభాతవార్త**

భారత రాష్ట్ర సమితి తొలి బహిరంగ సభ కోసం పరకాల గులాభీ శ్రేణులు ఖమ్మంకు తరళివెళ్లారు. బుదవారం పరకాల ఎమ్మెల్యే నివాసం నుండి ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి ఆధ్వర్యంలో నియోజకవర్గానికి చెందిన ప్రజాప్రతినిధులు, బీఆర్ఎస్ నాయయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో ఖమ్మంకు వెళ్లారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ధర్మారెడ్డి మాట్లాడుతూ ఖమ్మం సభతో రాజకీయాల్లో పెను మార్పులు సంభవిస్తాయన్నారు. తెలంగాణ రాష్ట్రంలోని సంక్షేమ పథకాలు ప్రపంచంలో ఎక్కడా లేవని, దేశ ప్రజలందరూ బీఆర్ఎస్‌ను ఆదరిస్తే తెలంగాణ పథకాలు దేశమంతా అమలవుతాయన్నారు. టిఆర్ఎస్ పార్టీ బీఆర్ఎస్‌గా అవతరించిన తరువాత మొదటి సభ ఖమ్మంలో నిర్వహించడం రానున్న రోజుల్లో బీఆర్ఎస్ విజయానికి సంకేతం అన్నారు. 70 ఏళ్లుగా కానరాని అభివృద్ధిని కేవలం 9 సంవత్సరాలలో సాధించిన ఘనత ముఖ్యమంత్రి కేసిఆర్‌కి దక్కుతుందన్నారు. రానున్న రోజుల్లో దేశంలోని అన్ని రాష్ట్రాలలో అభివృద్ధి, ప్రజా సంక్షేమ పథకాలు ప్రజలకు అందించాలనే బీఆర్ఎస్ పార్టీని స్థాపించారని అన్నారు. ఖమ్మంలో జరుగబోయే బీఆర్ఎస్ తొలి సభకు రాష్ట్రం నలుమూలల నుండి లక్షలాది మంది తరళి వస్తున్నారని, మూడు రాష్ట్రాల ముఖ్యమంత్రులు, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం నుంచి కూడా ముఖ్య నాయకులు బీఆర్ఎస్ పార్టీలో చేరబోతున్నారని తెలిపారు. ఈ భారీ బహిరంగ సభను విజయవంతం చేయాల్సిన బాధ్యత మనందరిపై ఉందన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ సోదా అనిత రామకృష్ణ, వైస్ చైర్మన్ రేగూరి విజయపాల్‌రెడ్డి, మార్కెట్ చైర్మన్ బండి సారంగపాణి, పట్టణ మహిళా అధ్యక్షురాలు గంట కళావతి, నాయకులు, కార్యకర్తలు తరళివెళ్లారు.

## నేటి నుండి రెండో విడుత కంటి వెలుగు

**పరకాల, జనవరి 18, ప్రభాతవార్త**

తెలంగాణ ప్రభుత్వం నిర్వహించనున్న రెండో విడుత కంటి వెలుగును బుదవారం ఖమ్మం బహిరంగ సభలో సీఎం కేసిఆర్ శ్రీకారం చుట్టారు. ఇదే క్రమంలో పరకాలలో ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి గురువారం ప్రారంభించనున్నట్లు మున్సిపల్ కమీషనర్ శేషాంజన్‌స్వామి తెలిపారు. ఈ నేపథ్యంలో కంటి పరీక్షా కేంద్రాల్లో ఏర్పాట్లు, సౌకర్యాలపై బుధవారం పరిశీలించారు. ఈ సందర్భంగా కమీషనర్ మాట్లాడుతూ అంధత్వ నివారణ ప్రభుత్వ లక్ష్యమని పేదల కంట్లో వెలుగు చూడటం కోసం కంటి వెలుగు కార్యక్రమాన్ని ప్రారంభిస్తున్నట్లు తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం పేదల సంక్షేమం కోసం ఎన్నో సంక్షేమ పథకాలను ప్రారంభించి పేదలకు అందజేయడం జరుగుతుందని అందులో భాగంగానే 19 నుండి కంటి వెలుగు కార్యక్రమాన్ని పట్టణంలో అన్ని వార్డులలో ఏర్పాటు చేయడం జరుగుతుందని ఇట్టి పథకాన్ని అర్హులైన పేద ప్రజలందరు సద్వినియోగం చేసుకోవాలన్నారు.

## నేడు మండల సర్వసభ్య సమావేశం

**పరకాల, జనవరి 18, ప్రభాతవార్త**

పరకాల మండల ప్రజాపరిషత్ కార్యాలయంలో గురువారం ఉదయం 11గంటలకు ప్రజాపరిషత్ అధ్యక్షులు తక్కళ్లపెల్లి స్వర్ణలత ఆధ్వర్యంలో సమావేశం నిర్వహించనున్నట్లు మండల ప్రజాపరిషత్ అధికారి రాజేంద్రప్రసాద్ తెలిపారు. ఈ సమావేశానికి మండల ప్రాదేశిక నియోజకవర్గ సభ్యులు, సర్పంచ్‌లు, మండల అధికారులు పాల్గొనాలని ఒక ప్రకనలో తెలిపారు.

## సీఎం సభకు ఆర్టీసీ బస్సులు

### ప్రయాణికులకు అవస్థలు

**పరకాల, జనవరి 18, ప్రభాతవార్త**



సంక్రాంతి పండుగకు సొంతూరుకు వచ్చి.. తిరిగి గమ్యస్థానాలకు చేరుకునే ప్రయాణికులు బస్సు లేక ఇబ్బందులు పడ్డారు. పరకాల బస్‌స్టాండ్‌లో ప్రయాణికులు ఆర్టీసీ బస్సుల కోసం గంటల తరబడి నిరీక్షించారు. డిపోలోని బస్సుల్లో దాదాపు అధిక శాతం ఖమ్మం బీఆర్ఎస్ సభకు వెళ్తుండటంతో ప్రయాణికులు అష్టకష్టాలు పడ్డారు. ఉన్న కొన్ని బస్సులు జనంతో కిక్కిరిసిపోయాయి. కనీసం నిలబడేందుకు కూడా చోటు లేని పరిస్థితి నెలకొంది. పరకాల బస్‌డిపోలో మొత్తం 60 బస్సులు ఉంటే అందులో 40 బస్సులు బీఆర్ఎస్ సభ కోసం కేటాయించడం గమనార్హం.

## నేటి నుండి కంటివెలుగు కార్యక్రమం

**పర్వతగిరి, జనవరి 18, ప్రభాతవార్త**

మన రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన కంటివెలుగు కార్యక్రమం పర్వతగిరి గ్రామంలో 19 నుండి ఫిబ్రవరి 22 వరకు 25 రోజులు గ్రామపంచాయతీ నందు కంటి వెలుగు శిబిరం నిర్వహించబడునని గ్రామ సర్పంచ్ చింతపట్ల మాలతి సోమేశ్వర్‌రావు ఒక ప్రకటణలో తెలిపారు. మన గ్రామంలో గ్రామానికి చెందిన 18 సంవత్సరాలు నిండిన వారి నుండి ప్రతి ఒక్కరు తమ యొక్క ఆధార్ కార్డు ఫోన్ నెంబర్ తీసుకొని వెళ్లి గ్రామపంచాయతీలోని కంటి వెలుగు శిబిరంలో కంటి పరీక్షలు చేయించుకోవాలని కోరారు.

# వనమా నాయకత్వంలో పాల్వంచ నుంచి భారీ జనసమీకరణ

*పాల్వంచ, జనవరి 18 - ప్రభాతవార్త:* ఖమ్మంలో బుధవారం జరిగిన బీఆర్ఎస్ పార్టీ ఆవిర్భావ సభకు పాల్వంచ నుంచి కొత్తగూడెం నియోజకవర్గ ఎమ్మెల్యే వనమా వెంకటేశ్వరరావు నాయకత్వంలో భారీగా బీఆర్ఎస్ కార్యకర్తలు, ప్రజా ప్రతినిధులు తరలివెళ్లారు. పాల్వంచ మండల, పట్టణాల నుంచి భారీగా జనసమీకరణ చేశారు. ఖమ్మం ఆవిర్భావ సభ చారిత్రాత్మకం అని డీసీఎంఎస్ వైస్ చైర్మన్ కొత్వాల శ్రీనివాసరావు అన్నారు. ఖమ్మంలో జరిగిన బీఆర్ఎస్ పార్టీ ఆవిర్భావ సభ చారిత్రాత్మకం అని అన్నారు. ఈ కార్యక్రమంలో జెడ్పీటీసీ బరపటి వాసుదేవరావు, మంతపురి



రాజుగౌడ్, ఎస్వీఆర్కే ఆచార్యులు, పెద్దమ్మగుడి చైర్మన్ మహిపతి రామలింగం, మల్లెల శ్రీరామమూర్తి, పూసల విశ్వనాథంలు పాల్గొన్నారు.




## బీఆర్ఎస్ సభకు తరలిన నాయకులు

*చుంచుపల్లి, జనవరి 18 - ప్రభాతవార్త:*



ఖమ్మంలో బీఆర్ఎస్ పార్టీ బహిరంగ సభకు ఎమ్మెల్యే వనమా వెంకటేశ్వరరావు, వనమా రాఘవేందర్‌రావు ఆధ్వర్యంలో మండలం నుంచి భారీ సంఖ్యలో నాయకులు, కార్యకర్తలు తరలి వెళ్లారు. మండలంలోని రామాంజనేయ కాలనీ పంచాయతీ నుంచి ఉప సర్పంచ్ పల్లెపు దుర్గేష్, మండల మైనార్టీ సెల్ అధ్యక్షుడు ఎండీ ఖలీల్‌ల నేతృత్వంలో భారీ సంఖ్యలో అభిమానులు తరలి వెళ్లారు.

## కాంగ్రెస్ నాయకుల అక్రమ అరెస్టులు

*సుజాతనగర్, జనవరి 18 - ప్రభాతవార్త:*



సీఎం కేసీఆర్ ఖమ్మం సభ దృష్ట్యా టీపీసీసీ సభ్యుడు నాగా సీతారాములు సహా పలువురు కాంగ్రెస్ నాయకులను ముందస్తు అరెస్టు చేశారు. కాగా సీఎం కేసీఆర్ నూతన కలెక్టరేట్ ప్రారంభం అనంతరం బహిరంగ సభలో పాల్గొనే సమయంలో ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పోలీసులు ప్రతిపక్ష నాయకులను ముందస్తు అరెస్టులు చేశారు. సీఎం పర్యటన ఖమ్మంలో అయితే కొత్తగూడెం నాయకులను ముందస్తు అరెస్టులు చేయడం సరికాదని నాగా సీతారాములు అన్నారు. అధికార పార్టీ మంత్రుల పర్యటన సందర్భంగా ప్రతీ సారి అక్రమ అరెస్టులు చేయడం సమంజసం కాదన్నారు. పోలీసులు అత్యుత్సాహంతో అధికార పార్టీ నాయకుల మెప్పు పొందడం కోసం ఇలా నాయకులను అరెస్టు చేయడం సరికాదన్నారు. సీఎం కేసీఆర్ ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలని కోరారు. అరెస్టు అయిన వారిలో బానోత్ కోటేష్ నాయక్, గుగులోత్ రాజేష్ నాయక్, మోతీలాల్ నాయక్, చింతల వెంకట్ ఉన్నారు.

## నేటి నుంచి మండలంలో కంటి వెలుగు శిబిరం

*సుజాతనగర్, జనవరి 18 - ప్రభాతవార్త:* సుజాతనగర్ మండలంలో గురువారం నుంచి కంటివెలుగు శిబిరాలు ప్రారంభిస్తున్నట్లు సుజాతనగర్ పీహెచ్‌సీ వైద్యాధికారి ఒక ప్రకటనలో తెలిపారు. సుజాతనగర్ పీహెచ్‌సీ, సర్వారంలోని ఆరోగ్య ఉప కేంద్రం, రాఘవాపురం గ్రామ పంచాయతీ కార్యాలయం, సీతంపేట పంచాయతీ కార్యాలయం, ఆరోగ్య ఉప కేంద్రం మొత్తం మూడు చోట్ల రెండో విడత కంటి వెలుగు శిబిరాలు ఉంటాయని చెప్పారు. ప్రజలు వీటిని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

## కాంగ్రెస్ మహిళా అధ్యక్షురాలి అరెస్టు

*కొత్తగూడెం టౌన్, జనవరి 18 - ప్రభాతవార్త:*



ప్రజాస్వామ్యాన్ని, ప్రశ్నించే గొంతులను అధికార మదంతో బీఆర్ఎస్ ప్రభుత్వం తొక్కుతుందని, ఆడవారు అని చూడకుండా అర్ధరాత్రి సమయంలో అక్రమ అరెస్టులు చేయడం సరికాదని కాంగ్రెస్ పార్టీ జిల్లా మహిళా అధ్యక్షురాలు తోట దేవీప్రసన్న ధ్వజమెత్తారు. బుధవారం కేసీఆర్ సభ ఉన్నందున మంగళవారం అర్ధరాత్రి కొత్తగూడెం పోలీసులు ఆమెను అక్రమంగా అరెస్టు చేశారు. ఇది ప్రజాస్వామ్యమా.? ఆరాచక పరిపాలన.? నిద్రపోతున్న ప్రజాస్వామ్యమా మేలుకో అంటూ ఆమె నినదించారు. అక్రమ అరెస్టులను తీవ్రంగా ఖండించారు.

## బీఆర్ఎస్ సభకు తరలిన మహిళా మణులు

*లక్ష్మీదేవిపల్లి, జనవరి 18 - ప్రభాతవార్త:* ఖమ్మంలోజరిగే బీఆర్ఎస్ బహిరంగ సభకు మండలంలోని శ్రీనగర్‌కాలనీ సీనియర్ ఎంపీటీసీ కొల్లు పద్మ ఆధ్వర్యంలో మహిళా ప్రజా ప్రతినిధులు, కార్యకర్తలు భారీగా తరలి వెళ్లారు. ప్రత్యేక బస్సును ఏర్పాటు చేయడంతో మహిళా ప్రజా ప్రతినిధులు, కార్యకర్తలు, నాయకులంతా జై కేసీఆర్ అంటూ నినాదాలు చేస్తూ బహిరంగ సభలో పాల్గొనేందుకు మండలం నుంచి బయల్దేరి వెళ్లారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీలు భూక్యా స్వాతి, తరాల రాంమూర్తి, శ్రీనగర్ పంచాయతీ నుంచి అత్యధికంగా తరలి వెళ్లారు.



## బీఆర్ఎస్ బహిరంగ సభకు తరలిన బీఆర్ఎస్ తమ్ముళ్లు

*చుంచుపల్లి, జనవరి 18 - ప్రభాతవార్త:*



ఖమ్మంలో జరిగే బీఆర్ఎస్ బహిరంగ సభకు చుంచుపల్లి మండలం శ్రీ ఇంక్లైన్ పంచాయతీ నుంచి కొత్తగూడెం ఎమ్మెల్యే వనమా వెంకటేశ్వరరావు నాయకత్వంలో రెండు బస్సుల్లో, రెండు కార్లలో సర్పంచ్ ఆంగోత్ మోతి, టెలికాం మెంబర్ గుగులోత్ కృష్ణల సారధ్యంలో భారీగా వందలాది మంది తరలి వెళ్లారు. మహిళా కార్యకర్తలు, యువత ఉత్సాహంగా తరలి వెళ్లారు. పాల్రియా లక్ష్మీ, భూక్యా హీరాలాల్, గుబ్బల శ్రీనివాస్, పెద్ద భద్రు, శివ, మున్నా, నగేష్, రాము, రమేష్, రవి, ధోని, జయంత్, వంశీ రాంబాయి, వరలక్ష్మీలు పాల్గొన్నారు.

## కలెక్టరేట్ వద్ద ధర్నాచౌక్ ఏర్పాటు చేయాలి

*కొత్తగూడెం, జనవరి 18 - ప్రభాతవార్త:* సమీకృత జిల్లా అధికారుల సముదాయపు భవనం నూతన కలెక్టరేట్ వద్ద ధర్నాచౌక్‌ను ఏర్పాటు చేయాలని బీఎస్పీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి యెర్రా కామేష్ డిమాండ్ చేశారు. బుధవారం జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ... అధికారుల కార్యాలయాలు అన్నీ ఒకే ప్రాంగణ ప్రాంతంలో ఏర్పాటు చేసినందున ధర్నా చౌక్‌ను ఏర్పాటు చేయాలని, ప్రజా సమస్యల పరిష్కారాలపై ధర్నా చౌక్ సందేశం అధికారులకు తెలుస్తుందని అన్నారు. ప్రజా సమస్యల పరిష్కారం కోసం ప్రభుత్వాలకు వ్యతిరేకంగా నిరసనలు తెలియజేయడానికి ధర్నాచౌక్ ఉపయోగపడుతుందన్నారు. ఈ కార్యక్రమంలో నాగుల రవికుమార్, మాలోత్ వీరు నాయక్, శనిగరపు నిరంజన్‌కుమార్, ఆట శ్రీకాంత్‌లు పాల్గొన్నారు.



# బీఆర్ఎస్ బహిరంగ సభకు తరలిన నాయకులు

### - మండల అధ్యక్షుడిగా ఆధ్వర్యంలో

### వేలాదిగా జన సమీకరణ

*చండ్రుగొండ, జనవరి 18 - ప్రభాతవార్త:* ఖమ్మంలో జరిగే బీఆర్ఎస్ పార్టీ బహిరంగ సభకు బుధవారం బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు దారా బాబు ఆధ్వర్యంలో భారీగా నాయకులు, కార్యకర్తలు వాహనాల్లో తరలివెళ్లారు. మండలంలోని అనుకున్న దానికన్నా భారీగా జన సమీకరణ చేసి వేల సంఖ్యలో భారీగా సభకు వందల వాహనాల్లో జనాన్ని తరలించారు. ముందుగా చండ్రుగొండ ప్రధాన సెంటర్‌లో ఉన్న డాక్టర్ బీఆర్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి అనంతరం ఖమ్మంలో జరుగుతున్న సీఎం బహిరంగ సభకు తరలి వెళ్లారు. ఖమ్మంలో జరుగుతున్న బహిరంగ సభకు ఉమ్మడి జిల్లాలో నుంచి ఐదు లక్షల



మందితో బహిరంగ సభ జరిగేందుకు జన సమీకరణలో భాగంగా మండలంలోని ఊహించిన దానికంటే ఎక్కువ జన సమీకరణ చేసి తీసుకెళ్తున్నట్లు తెలిపారు.

**-ఇదిలా ఉండగా**

గత కొన్ని రోజుల నుంచి ఉమ్మడి జిల్లాలోనే మాజీ ఎంపీ పొంగులేటి శ్రీనివాసరెడ్డి బీఆర్ఎస్ పార్టీని వదిలి బీజేపీలోకి వెళ్తున్నట్లు వస్తున్న వార్తలు అందులోనే భాగంగా మండలంలోని కొందరు సీనియర్ నాయకులు ఆయన అనుచరులుగా పార్టీ వీడుతున్నట్లు రంగం సిద్ధం చేసుకొని ఉండి కార్యక్రమాల్లో అంటీముట్టనట్లుగా ఉంటూ సమయం కోసం ఎదురుచూస్తున్న నాయకులు సైతం గురువారం ఖమ్మంలో జరుగుతున్న సీఎం బహిరంగ సభకు వెళ్లడం చూస్తే పార్టీ మారడం లేదని స్పష్టంగా తెలుస్తుంది. ఇది ఎంత వరకు నిజమో అనే విషయం తెలుసుకోవాలంటే ఈ నెల అదే ఖమ్మంలో 28న జరిగే బీజేపీ బహిరంగసభ వరకు వేచి చూడాలి మరి


Sujata

# కేసీఆర్ పర్యటన దృశ్య మాలిక



# ఘనంగా ఎన్‌టీఆర్ వర్ధంతి





**దుమ్ముగూడెం, ప్రభాతవార్త :**

ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి నందమూరి తారక రామారావు 27వ వర్ధంతిని దుమ్ముగూడెం మండల తెలుగుదేశం పార్టీ ఆధ్వర్యంలో బుధవారం ఘనంగా నిర్వహించారు. మండల పరిధిలోని లక్ష్మీనగరం గ్రామంలో ఎన్‌టిఆర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆ పార్టీ మండల అధ్యక్షుడు కొమరం దామోదర్‌రావు మాట్లాడుతూ ... తెలుగుదేశం ప్రభుత్వం అధికారం చేపట్టిన నాటి నుండి బడుగు, బలహీన వర్గాలకు మేలు జరిగిందని, వారిని ఉన్నత పదవుల్లో కూర్చోబెట్టడానికి ఎన్‌టిఆర్ ఎంతో కృషి చేశారని, ఎన్‌టిఆర్ ఒక సామాజిక విప్లవ నేత అని కొనియాడారు. సినీ రంగంలోనే కాకుండా రాజకీయ రంగంలో మకుంతం లేని మహారాజుగా ఎన్‌టిఆర్ నిలిచిపోతారని ఆయన అన్నారు. అనంతరం పర్ణశాల, దుమ్ముగూడెం పీహెచ్‌సీలలో రోగులకు పాలు, పండ్లు, బ్రెడ్‌లు, బిస్కెట్‌లను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఆ పార్టీ మండల కార్యదర్శి కెల్లా వేణుగోపాల్, నాయకులు రామవరపు గోపాలం, దొరబాబు, జగపతి, వర్సా కార్తీక్, పూనెం సంతోష్ తదితరులు పాల్గొన్నారు.

## ఖమ్మంకు తరలిన గులాబి శ్రేణులు

**పరకాల, జనవరి 18, ప్రభాతవార్త**



భారత రాష్ట్ర సమితి తొలి బహిరంగ సభ కోసం పరకాల గులాభీ శ్రేణులు ఖమ్మంకు తరళివెళ్లారు. బుధవారం పరకాల ఎమ్మెల్యే నివాసం నుండి ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి ఆధ్వర్యంలో నియోజకవర్గానికి చెందిన ప్రజాప్రతినిధులు, బీఆర్ఎస్ నాయయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో ఖమ్మంకు వెళ్లారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ధర్మారెడ్డి మాట్లాడుతూ ఖమ్మం సభతో రాజకీయాల్లో పెను మార్పులు సంభవిస్తాయన్నారు. తెలంగాణ రాష్ట్రంలోని సంక్షేమ పథకాలు ప్రపంచంలో ఎక్కడా లేవని, దేశ ప్రజలందరూ బీఆర్ఎస్‌ను ఆదరిస్తే తెలంగాణ పథకాలు దేశమంతా అమలవుతాయన్నారు. టిఆర్ఎస్ పార్టీ బీఆర్ఎస్‌గా అవతరించిన తరువాత మొదటి సభ ఖమ్మంలో నిర్వహించడం రానున్న రోజుల్లో బీఆర్ఎస్ విజయానికి సంకేతం అన్నారు. 70 ఏళ్లుగా కానరాని అభివృద్ధిని కేవలం 9 సంవత్సరాలలో సాధించిన ఘనత ముఖ్యమంత్రి కేసిఆర్‌కి దక్కుతుందన్నారు. రానున్న రోజుల్లో దేశంలోని అన్ని రాష్ట్రాలలో అభివృద్ధి, ప్రజా సంక్షేమ పథకాలు ప్రజలకు అందించాలనే బీఆర్ఎస్ పార్టీని స్థాపించారని అన్నారు. ఖమ్మంలో జరుగబోయే బీఆర్ఎస్ తొలి సభకు రాష్ట్రం నలుమూలల నుండి లక్షలాది మంది తరళి వస్తున్నారని, మూడు రాష్ట్రాల ముఖ్యమంత్రులు, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం నుంచి కూడా ముఖ్య నాయకులు బీఆర్ఎస్ పార్టీలో చేరబోతున్నారని తెలిపారు. ఈ భారీ బహిరంగ సభను విజయవంతం చేయాల్సిన బాధ్యత మనందరిపై ఉందన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ సోదా అనిత రామకృష్ణ, వైస్ చైర్మన్ రేగూరి విజయపాల్‌రెడ్డి, మార్కెట్ చైర్మన్ బండి సారంగపాణి, పట్టణ మహిళా అధ్యక్షురాలు గంట కళావతి, నాయకులు, కార్యకర్తలు తరళివెళ్లారు.

## ఖమ్మం బహిరంగ సభకు తరళిన బీఆర్ఎస్ నాయకులు

**రాయపర్తి, జనవరి 18, ప్రభాతవార్త**

మండలం నుండి బుధవారం ఖమ్మంలో నిర్వహిస్తున్న బీఆర్ఎస్ పార్టీ తొలి బహిరంగ సభకు వెళుతున్న పార్టీ కార్యకర్తల బస్సులను మండల కేంద్రంలోని బస్టేషన్ ఆవరణంలో జెండా ఊపి రాష్ట్ర పంచాయతీరాజ్ గ్రామీణాభివృద్ధి అండ్ ఆర్‌డబ్ల్యూఎస్ శాఖ మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు ప్రారంభించారు. మండలంలోని 39 గ్రామపంచాయతీలు 62 బస్సులతో కార్యకర్తలు వెళ్లారు. బీఆర్ఎస్ మండల అద్యక్షుడు మునావత్ నర్సింహానాయక్, మండల ఇంచార్జి నాగిరెడ్డి, ఎంపిపి జినుగు అనిమిరెడ్డి, జడ్పిటిసి రంగుకుమార్‌గౌడ్, బీఆర్ఎస్ జిల్లా నాయకుడు బిల్లా సుధీర్‌రెడ్డి, రైతుబంధు మండల అద్యక్షుడు ఆకుల సురేందర్‌రావు, మండల పార్టీ ప్రధాన కార్యదర్శి పూస మధు, సర్పంచ్ గారే నర్సయ్య, ఎంపిటిసి ఐత రాంచందర్, మార్కెట్ కమిటీ డైరెక్టర్లు తక్కలపల్లి రవీందర్‌రావు, ప్రధాన కార్యదర్శి చందు రాముయాదవ్, వీరునాయక్, తదితరులు పాల్గొన్నారు.

## ఆదర్శ ఇంచార్జి ప్రిన్సిపాల్‌గా పివివి గణేష్‌కుమార్

**పర్వతగిరి, జనవరి 18, ప్రభాతవార్త**




ఆదర్శ పాఠశాల ప్రిన్సిపాల్ పి.శ్రీదేవి ఐదు నెలల పాటు విదేశాలకు వెళ్లినందున వల్ల తిరిగి వచ్చే వరకు ప్రిన్సిపాల్‌గా కొనసాగాలని పివివి గణేష్‌కుమార్‌కి ఉత్తర్వులు రావడం జరిగింది. మండల నోడల్ ఆఫీసర్ లింగారెడ్డి ఆధ్వర్యంలో ప్రిన్సిపాల్‌గా బాధ్యతలు స్వీకరించారు. అధ్యాపకులు నూతన ప్రిన్సిపాల్‌గా బాధ్యతలు చేపట్టిన ప్రిన్సిపాల్‌కు పుష్పగుచ్ఛాలతో స్వాగతం పలికారు.

## వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో రైతులకు శిక్షణా కార్యక్రమం

**పర్వతగిరి, జనవరి 18, ప్రభాతవార్త**



పర్వతగిరి మండలంలోని కొంకపాక రైతువేదికలో అంతర్జాతీయ చిరుధాన్యాల సంవత్సరంను పురస్కరించుకొని బుధవారం వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో రైతులకు శిక్షణా కార్యక్రమం నిర్వహించడం జరిగింది. దీనికి ముఖ్య అతిథిగా డిఏవో వరంగల్ డి.ఉషా పాల్గొన్నారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి ఆమె మాట్లాడుతూ రైతులకు మిల్లెట్స్ ద్వారా చాలా ప్రయోజనాలున్నాయనీ, వీటిని పండించడం వల్ల ఖర్చు తక్కువగా ఉంటుందని, ఇవి ఆరోగ్యానికి చాలా మంచిదని ఆమె సూచించారు. అలాగే కెవికె మామునూర్ శాస్త్రవేత్త అయిన డి.సౌమ్య మాట్లాడుతూ చిరుధాన్యాల యొక్క యాజమాన్య పద్దతులను ఆమె తెలిపారు. అనగా ఈ యొక్క జనవరి, ఫిబ్రవరి నెలలో ఈ పంటలైన జొన్న, సజ్జ, రాగికొర్రలు విత్తుకోవడానికి అనుకూలం అని సూచించారు. జొన్నలైతే ఎకరాకి 4 కేజీ విత్తనం, సజ్జలు 2 కేజీ ఎకరాకు, కొర్రలు 2కేజీ ఎకరా, రాగులు 2కేజీ ఎకరా విత్తుకోవచ్చని అన్నారు. వీటిలో ముఖ్యంగా కార్బండిజమ్ అనే మందుతో విత్తన శుద్ధి చేసుకోవడానికి, అలాగే అట్రజిన్ అనే కలుపు మందును వాడి కలుపు నివారణ చేయవచ్చని అన్నారు. అలాగే ఈ పంటల వల్ల ఆరోగ్యం పాడవకుండా, పర్యావరణ కాలుష్యం కాకుండా ఉంటుందని సూచించారు. ఫుడ్‌ఫెస్టివల్, రోడ్‌షోలు నిర్వహించడం జరిగింది. మిల్లెట్ మ్యాన్ జీ తెలంగాణా వీర్‌శెట్టి, ఎన్‌ఎఫ్‌ఎస్‌ఎం కన్సల్టెంట్ సారంగం, ఏవో ప్రశాంత్ కుమార్, ఏడిఏ సురేష్‌కుమార్, ఏఈవోలు రవి, రాజేష్, రాకేష్, చందులాల్, స్రవంతి, ఎంపిటీసీ మోహన్‌రావు, సర్పంచ్‌లు సుబ్బారావు, వర్కాల రమేష్, పంజా మహేష్, కోఆర్డినేటర్ అశోక్, రైతులు పాల్గొన్నారు.

## బాధిత కుటుంబానికి ఎమ్మెల్యే పరామర్శ

**కాటారం, జనవరి 18, ప్రభాతవార్త**

కాటారం మండలంలోని దామెరకుంట మాజీ ఎంపిటీసీ మారగోని శంకర్ గౌడ్ బావ మారపల్లి జయరాం గౌడ్ ఇటీవల మరణించగా వారి కుటుంబాన్ని ఏఐసిసి కార్యదర్శి, మంథని ఎమ్మెల్యే దుద్దిళ్ల శ్రీధర్‌బాబు హైదరాబాద్ రాజీవ్‌నగర్‌లో పరామర్శించినట్లు తెలిపారు. మృతుని ఆత్మశాంతి చేకూరాలని వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతిని వ్యక్తం చేశారు. వారితో పాటు మాజీ ఎంపిటీసీ మారగోని శంకర్ గౌడ్, బాధిత కుటుంబ సభ్యులు ఉన్నారు.

## మినీ ఫంక్షన్‌హాల్ నిర్మాణానికి భూమి పూజ

**కాటారం, జనవరి 18, ప్రభాతవార్త**

కాటారం మండలంలోని గంగారం గ్రామంలో రూ.25లక్షల వ్యయంతో నిర్మించే మినీ ఫంక్షన్ హాల్ నిర్మాణానికి కాటారం ఎంపిపి పంతకాని సమ్మయ్య బుధవారం భూమి పూజ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈసందర్భంగా ఎంపిపి సమ్మయ్య మాట్లాడుతూ..గంగారం గ్రామంలో మినీ ఫంక్షన్ హాల్ నిర్మాణంతో గంగారం గ్రామంతో పాటు సమీప గ్రామాలు అభివృద్ధి చెందుతాయని అలాగే వివాహ, విందు శుభకార్యాలు చేసుకునేందుకు ప్రజలకు అనువుగా ఉంటుందని అభిప్రాయపడ్డారు. ఈకార్యక్రమంలో సర్పంచ్‌ల ఫోరం మండల అధ్యక్షుడు, గంగారం సర్పంచ్ తెప్పెల దేవేందర్ రెడ్డి, ఉపసర్పంచ్ సమ్మయ్య, వైస్ ఎంపిపి చీర్ల తిరుమల-తిరుపతి రెడ్డి, గడ్డం కొంరయ్య, యూత్ కాంగ్రెస్ నియోజకవర్గ ప్రధాన కార్యదర్శి కదారి విక్రమ్ తదితరులు పాల్గొన్నారు.

## బహిరంగ సభకు తరలి వెళ్లిన బిఆర్ఎస్ నాయకులు

**కాటారం, జనవరి 18, ప్రభాతవార్త**

కాటారం సబ్ డివిజన్ పరిధిలోని కాటారం, మహదేవపూర్, పలిమెల, మహాముత్తారం, మల్హర్‌రావు మండలాల నుండి ఖమ్మంలో జరిగే బహిరంగ సభకు బిఆర్ఎస్ జిల్లా యువజన నాయకులు జక్కు రాకేష్ ఆధ్వర్యంలో బుధవారం తరలి వెళ్లినట్లు తెలిపారు. వెళ్లిన వారిలో బిఆర్ఎస్ పార్టీ అన్ని విభాగాల నాయకులు, కార్యకర్తలు ఉన్నట్లు తెలిపారు.

## చెక్‌డ్యామ్ పనుల్లో నాణ్యత ప్రమాణాలు పాటించాలి



**మల్హర్‌రావు, జనవరి 18, ప్రభాతవార్త**మండలంలోని చిన్న తేండ్ల గ్రామ పరిధిలోని ఆరే వాగుపై రూ.2.20కోట్ల ప్రభుత్వ నిధులతో నిర్మాణం చేస్తున్న చెక్‌డ్యాం పనుల్లో నాణ్యత ప్రమా ణాలు పాటించి వేగంగా నిర్మాణం పూర్తి చేయాలని ఎంపిపి చింతలపల్లి మల్హర్‌రావు అన్నారు. బుధవారం చెక్‌డ్యాం నిర్మాణం కోసం ఎంపిపి చింతలపల్లి మల్హర్‌రావు, సర్పంచ్ పులిగంటి మమత-నర్సయ్యతో కలిసి భూమిపూజ నిర్వహించారు. ఈకార్యక్రమంలో ఇరిగేషన్ డిఈ మధుసుదన్, జేఈ రంజిత్ కుమార్, వార్డు సభ్యులు పాల్గొన్నారు.

## డివైఎఫ్ఐ ఆధ్వర్యంలో షటిల్ టోర్నమెంట్

**కాటారం, జనవరి 18, ప్రభాతవార్త**

డివైఎఫ్ఐ ఆధ్వర్యంలో కాటారం సబ్ డివిజన్ స్థాయి షటిల్ టోర్నమెంట్‌ను నిర్వహించడం జరుగుతుందని జిల్లా కార్యదర్శి ఆత్కూరి శ్రీకాంత్ బుధవారం ప్రకటనలో తెలిపారు. ఈనెల 22, 23, 24తేదీలలో డివైఎఫ్ఐ ఆధ్వర్యంలో కాటారం, మహదేవపూర్, మహాముత్తారం, మల్హర్‌రావు, పలిమెల మండలాలను కలుపుకొని కాటారం సబ్ డివిజన్ స్థాయి షటిల్ టోర్నమెంట్ కాటారంలో నిర్వహించబడుతుందని తెలిపారు. కావున ఆసక్తి గల క్రీడాకారులు అందరూ ఈనెల 21వ తేదీ లోపు తమ పేర్లను నమోదు చేసుకొనుటకు గాను ఆత్కూరి శ్రీకాంత్ 8309018210, కదారి శేఖర్ 9505444820నంబర్‌లను సంప్రదించాలని కోరారు.

## కంటి వెలుగులో పాల్గొననున్న ఎమ్మెల్యే

**కాటారం, జనవరి 18, ప్రభాతవార్త**

కాటారం మండలకేంద్రంలోని ప్రభుత్వ ప్రాథమిక కేంద్రంలో నేడు నిర్వహించే కంటి వెలుగు కార్యక్రమంకు ముఖ్య అతిథిగా ఏఐసిసి కార్యదర్శి, మంథని ఎమ్మెల్యే దుద్దిళ్ల శ్రీధర్‌బాబు ముఖ్య అతిథిగా పాల్గొనన్నుట్లు కాంగ్రెస్ శ్రేణులు బుధవారం ప్రకటనలో తెలిపారు. కంటి వెలుగు నిర్వాహణ తీరు, ప్రజలకు అందించే సేవలపై సూచనలు చేయనున్నట్లు సమాచారం.

# భారీ సంఖ్యలో ఖమ్మం తరలిన బీఆర్ఎస్ శ్రేణులు

**- పాదయాత్రగా బయలుదేరిన ఏఎంసీ చైర్మన్**

**- 1500 వాహనాల్లో 50 వేల మంది**

ఇల్లెందు, ప్రభాతవార్త :

భారత్ రాష్ట్ర సమితి (బీఆర్ఎస్) ఆవిర్భావ సభకు ఇల్లెందు నియోజకవర్గం నుంచి పెద్ద సంఖ్యలో ప్రజలు, బీఆర్ఎస్ శ్రేణులు తరలి



వెళ్లారు. ఇల్లెందు ఎమ్మెల్యే బానోత్ హరిప్రియ ఆధ్వర్యంలో నియోజకవర్గంలోని ఇల్లెందు



మున్సిపాలిటీతో పాటు ఇల్లెందు మండలం, టేకులపల్లి, బయ్యారం, గార్ల, కామేపల్లి మండలాల నుంచి అధిష్టానం కేటాయించిన విధంగా జనసమీకరణ చేసి ప్రజల్ని బహిరంగ సభకు తరలి వెళ్లారు. ముందుగా ఊహించిన విధంగా 50 మందిని అంచనా వేసి 1500 వాహనాలను నాయకులు సమకూర్చడంతో ఖమ్మంవైపు వరుసల్లో వాహనాలు కదలి వెళ్లాయి. ఇల్లెందు వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ బానోత్ హరిసింగ్‌నాయక్ ఆధ్వర్యంలో ఇల్లెందు నుంచి ఖమ్మం సభ వరకు పాదయాత్ర ద్వారా తరలి వెళ్లారు. నాయకులు, ప్రజాప్రతినిధులు వారి కార్యకర్తలతోనే వారి వాహనాల్లోనే రావాలన్న విజ్ఞప్తి మేరకు నాయకులు అందరు సొంత కార్లను ఇంటి వద్దే వదిలేసి బస్సులు, లారీలు, టాటా ఏస్‌లు, ఆటోలలో తరలి వెళ్లారు. పెద్ద సంఖ్యలో జనం



ఖమ్మం తరలి వెళ్లడంతో ఇల్లెందు పట్టణంతో పాటు నియోజకవర్గంలోని మండల కేంద్రాలు, గ్రామాలు కూడా జనం లేక వెలవెల బోయి కనిపించాయి.

# ఇల్లెందులో ఘనంగా ఎన్టీఆర్ వర్ధంతి







ఇల్లెందు, ప్రభాతవార్త :

తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపక అధ్యక్షుడు, మాజీ ముఖ్యమంత్రి, దివంగత నేత నందమూరి తారకరామారావు 27వ వర్ధంతిని ఇల్లెందు పట్టణంలో టీడీపీ శ్రేణులు ఘనంగా నిర్వహించారు. టీడీపీ నాయకుడు ముద్రగడ వంశీ ఆధ్వర్యంలో పార్టీ కార్యాలయంలో బుధవారం నిర్వహించారు. ముందుగా ఎన్టీఆర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా అన్నదాన కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా నాయకులు ముద్రగడ వంశీ, పాలమూల బాలకృష్ణ, చందావత్ రమేష్‌బాబులు మాట్లాడుతూ ఎన్టీఆర్ తెలుగు ప్రజల ఖ్యాతిని పెంచిన యుగపురుషుడని, 9 నెలల కాలంలోనే రాజకీయ పార్టీని స్థాపించి అధికారంలోకి వచ్చిన మహానాయకుడని కొనియాడారు. పేదల కోసం అనేక సంక్షేమ పథకాలు స్థాపించి, ఉమ్మడి రాష్ట్రంలో బడుగుల కోసం రాజ్యాధికారం అందించారని, తెలుగుదేశం పార్టీ ద్వారానే రెండు రాష్ట్రాల్లో నాయకత్వం అందించారన్నారు. ఎన్టీఆర్ ఆశయాల కోసం నిరంతరం పాటుపడుతామని తెలిపారు. కార్యక్రమంలో నాయకులు శ్యామ్ తివారి, సల్మాన్‌రాజ్, నూక వెంకటేశ్వర్లు, కారు నర్సన్న, అయ్యోరి నాగరాజు, జీఎస్ టైలర్స్, చంద్రమౌళి, రమేష్, గోగ్గెల రాజేష్, టీఎన్ఎస్ఎఫ్ పట్టణ అధ్యక్షుడు గోపాలకృష్ణ, దేవరకొండ నవీన్, శ్యామ్ మాస్టర్, వాసం వినీత్, లిఖిల్, రాకేష్, భాస్కర్, ప్రణయ్‌లు పాల్గొన్నారు.

### ఎన్టీఆర్ ఆశయాలను కొనసాగిస్తాం

*గుండాల, జనవరి 18 ప్రభాతవార్త :*

మాజీ ముఖ్యమంత్రి నందమూరి తారకరామారావు ఆశయాలను కొనసాగిస్తామని తెదేపా మండల అధ్యక్షులు తోలెం సాంబయ్య అన్నారు. ఎన్టీఆర్ వర్ధంతిని పున్కస్కరించుకొని మండల కేంద్రంలో ఎన్టీఆర్ చిత్రపటానికి పూలమాలలువేసి ఘణంగా నివాళ్ళు అర్పించారు. పార్టీ జెండాను మండల అధ్యక్షులు తోలెం సాంబయ్య ఎగరవేసారు. అనంతరం ఆయన మాట్లాడుతూ పేదలకు గృహనిర్మానాలు చేపట్టి పేదప్రజలకు అండగా నిలివాడన్నారు. రెండు రూపాయలకే కిలోబియ్యం పథకాన్ని ప్రారంభించి పేదవాడి కడుపు నింపిన గొప్పవ్యక్తి అని కొనియాడారు. బడుగు బలహీన వర్గాల ప్రజలకు అండగా నిలిచి ప్రజల గుండెల్లో నిలిచిపోయారని ఎన్టీఆర్ ఆశయాలను మరువమని అన్నారు. ఈ కార్యక్రమంలో మధు, అప్పారావు, నర్సింహులు, మొల్కం మధు, మల్లయ్య, కనకయ్య, యాకయ్య తదితరులు పాల్గొన్నారు.

# కార్యకర్తలతో బస్సులోనే సభకు పోయిన ఎమ్మెల్యే శంకర్‌నాయక్

*ప్రభాతవార్త ప్రతినిధి మహబూబాబాద్*

బిఆర్ఎస్ ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఖమ్మం సభకు జిల్లానుండి బారిగా తరలి వెళ్లారు .ఈ సభకు జనంను తరలించడంకోసం వివిద రకాల వాహనాలను ఉపయోగించారు.అర్టీసి బస్సులను జిల్లాలో ఉన్న ప్రయివేట్ పాఠశాలల బస్సుల ద్వారా సభకు ఈ తరలింపు చేశారు. బుదవారం జిల్లాకేంద్రం నుండి ఖమ్మం సభకు తరలివెళ్లే



వాహనాలను మంత్రి సత్యవతి రాథోడ్ జెండా ఊపి ప్రారంబించగా టిఆర్ఎస్ కార్యకర్తలు బస్సుల్లో ఖమ్మం వైపు సభకు తరలి వెళ్లారు అయితే మహబూబాబాద్ ఎమ్మెల్యే బానోత్ శంకర్ నాయక్ కూడా కార్యకర్తలతో కలిసే బస్సులోనే అదికూడా బస్సుటాప్‌పైన కూర్చుని బహిరంగ సభకు వెళ్లాడు. ఇంకా ఈ బస్సులోనే ఎమ్మెల్సీ శ్రీనివాసరెడ్డి టిఆర్ఎస్ యూత్ అధ్యక్షులు యాళ్లమురళీదర్‌రెడ్డి తదితరులు ఉన్నారు.

## వార్తలను నిర్భయంగా రాయడమే పాపమా?


*మహబూబాబాద్ నెట్వర్క్ సెంటర్, , ప్రభాతవార్త:*

ఇటీవల మహబూబాబాద్ జిల్లాతో పాటు ఇతర ప్రాంతాలలో ఎస్సీ, ఎస్టీ జర్నలిస్టులపై ఏదో ఒక చోట దాడులు, అవమానాలు, బెదిరింపులు జరుగుతున్నాయని వీటికి కారకులైన వ్యక్తులపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని వివిధ కుల సంఘాల నాయకులు డిమాండు చేశారు. బుధవారం జిల్లా కేంద్రంలోని భారత రాజ్యాంగ నిర్మాత బాబా సాహెబ్ అంబేద్కర్ విగ్రహం ముందు ఎస్సీ, ఎస్టీ జర్నలిస్టులకు మద్దతుగా కుల, ప్రజా సంఘాల నాయకులు జర్నలిస్టులతో కలిసి నిరసన వ్యక్తం చేశారు. జిల్లాలో కొంతమంది అధికారులు అవినీతి అక్రమాలకు పాల్పడితే వాటిని పత్రిక పరంగా సమాజానికి తెలియపరిస్తే అందుకు జర్నలిస్టులను అధికారులు బెదిరించి భయభ్రాంతులకు గురి చేయడం తీవ్రంగా ఖండిస్తున్నామని కొన్ని శాఖలలో అవినీతి అక్రమాలు రోజురోజుకు పెరిగిపోతున్నాయని అర్హత కలిగిన వారికి ఉద్యోగావకాశాలు కల్పించకుండా, అర్హత లేనివారికి ఇవ్వడమేమిటని ప్రశ్నించారు. గిరిజన సంక్షేమ శాఖ, గురుకుల విద్యాలయాలలో ఆర్సీవోగా విధులు నిర్వహి స్తున్న అధికారి ఔట్‌సోర్సింగ్ ఉద్యోగ నియామ కాలలో అక్రమాలకు పాల్పడినట్లు గతంలోనే కుల సంఘాలు పోరాటం చేసిన సంఘటనలు ఉన్నాయన్నారు. ఇప్పటికైనా ఇలాంటి దాడులు, బెదిరింపులు మానకుంటే దశల వారిగా పోరాటాలు నిర్వహిస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో పిల్లి సుధాకర్, గుగ్గిళ్ల పీరయ్య, శివరాజ్, కామ సంజీవరావు, దుడ్డెల రామ్మూర్తి, దర్శనం రామకృష్ణ, మంద శశికుమార్, పొలెపాక వెంకన్న, కట్కూరి ప్రసాద్, తేజావత్ రవినాయక్, గొర్రె చిట్టిబాబు పాల్గొన్నారు.




## సింగరేణి, ఆర్టీసీ ఆధ్వర్యంలో డ్రైవింగ్ శిక్షణ : జీఎం

ఇల్లెందు, ప్రభాతవార్త :



సింగరేణి యాజమాన్యం, తెలంగాణ ఆర్టీసీ ఆధ్వర్యంలో నిరుద్యోగ యువతకు హెవీ మోటార్ వెహికిల్ డ్రైవింగ్‌లో శిక్షణ ఇవ్వనున్నట్లు ఇల్లెందు ఏరియా జీఎం ఎం.షాలేమురాజు తెలిపారు. బుధవారం జీఎం కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. శిక్షణను సింగరేణి కార్మికులు, మాజీ కార్మికుల పిల్లలు, జేకే ఓసీ విస్తరణ ప్రభావిత గ్రామాల యువకులు భూపేష్‌నగర్, తిలక్‌నగర్, పూసపల్లి, రొంపేడు, 21 ఏరియా, స్టేటుపేట్ బస్తీ నిరుద్యోగ యువత నుంచి దరఖాస్తులు కోరుతున్నట్లు వెల్లడించారు. ఆసక్తి గల నిరుద్యో యువకులు ఈనెల 28వ తేదీ లోపు జీఎం కార్యాలయంలోని సేవా సమితి కార్యాలయంలో దరఖాస్తు చేసుకోవాలని, కనీస అర్హతలు 10వ తరగతి ఉత్తీర్ణులై 20 నుంచి 28 ఏళ్ల వయసు మధ్య కలిగి ఉండాలని, దరఖాస్తు ఫారంతో పాటు విద్యార్హత, వయస్సు నిర్ధారణ, చిరునామా హెవీ మోటర్ లెర్నింగ్ లైసెన్స్ పత్రాలు (బ్యాడ్జ తప్పక ఉండాలి) జత పర్చాలని తెలిపారు. ఎంపికైన వారికి టీఐడీఈఎస్ సిరిసిల్లలో 30 రోజులు శిక్షణ ఇవ్వనున్నట్లు, శిక్షణ కాలంలో హాస్టల్ వసతి కూడా కల్పిస్తున్నట్లు జీఎం వెల్లడించారు.

## ఏరియా వర్క్ షాప్‌లో భద్రతపై అవగాహన



ఇల్లెందు, ప్రభాతవార్త :

సిఎంఆర్-2017లో భాగంగా సింగరేణి వ్యాప్తంగా నిర్వహిస్తున్నటువంటి పని స్థలాల్లో వ్యక్తిగత భద్రత, బాధ్యత అనే అంశంపై పక్షోత్సవాలను ఏరియా వర్క్‌షాప్‌లో బుధవారం ఇంజనీర్ పి.పవన్‌కుమార్ నిర్వహించారు. ప్రతి ఉద్యోగి విధుల్లో అప్రమత్తంగా ఉండాలని, నిర్లక్ష్యం వహించరాదని, తమ వ్యక్తిగత రక్షణ పరికరాలైన టోపీ, బూట్లు, రేడియం జాకెట్ ధరించాలని, పని స్థలంలో ఏకాగ్రతతో పని చేయాలని, రక్షణే ప్రథమం, రక్షణే ఎల్లప్పుడు, రక్షణే చివరి వరకు అనే నినాదంతో ముందుకు సాగాలని, మన లక్ష్యం ప్రమాద రహిత సింగరేణిగా నిలపాలని తెలిపారు. కార్యక్రమంలో ఏరియా వర్క్ షాప్ అధికారులు, సూపర్‌వైజర్లు, ఉద్యోగులు పాల్గొన్నారు.

## బదిలీపై వెళ్తున్న అధికారికి సన్మానం



ఇల్లెందు, ప్రభాతవార్త :

ఇల్లెందు ఏరియాలో సుదీర్ఘ కాలం పనిచేసి బదిలీపై రామగుండం-2 ఏరియాకు ఇంజనీరుగా వెళ్తున్న ఎం.నరసింహారావు (డీజీఎం)ను ఇల్లెందు ఏరియా జనరల్ మేనేజర్ ఎం.షాలేమురాజు ఆధ్వర్యంలో అధికారులు బుధవారం ఘనంగా సన్మానిం చారు. జీఎం మాట్లాడుతూ ఇల్లెందు ఏరియాలో ఆయన సుదీర్ఘకాలం పనిచేసి అందరిమన్ననలు పొందారని, గోదావరి వరదల సమయంలో ఆయన చేసిన సేవలు మరువలేనివని, అకాల వర్షాల కారణంగా కోయగూడెంలోని కోల్‌బెంచ్ మునిగినప్పుడు త్వరితగతిన ఆ నీటిని తొలగించి బొగ్గు ఉత్పత్తికి ఆటంకం కలగకుండా చేశారని, పనిలో నీతిగా వ్యవహరించి అంకితభావంతో పని చేసి అందరి మన్ననలు పొందారని తెలిపారు. కార్యక్రమంలో ఎస్ఓటూజీఎం మల్లారపు మల్ల య్య, అధికారుల సంఘం అధ్యక్షులు పి.శ్రీనివాసు, ఏజీఎం (ఐఅండ్ఎం) జి.ప్రభాకరావు, ఏజీఎం (ఐఈడి) ఎం.గిరిధర్‌రావు, డీజీఎం పర్సనల్ జీవీ మోహన్‌రావు, ఇతర విభాగాల అధిపతులు, అధికారులు, ఉద్యోగులు పాల్గొన్నారు.

# మండలంలో ఎన్‌టిఆర్‌కు ఘన నివాళి





***దమ్మపేట, జనవరి 18 ప్రభాతవార్త:***
దివంగత మాజీ ఉమ్మడి రాష్ట్ర ముఖ్యమంత్రి, సినీనటుడు నందమూరి తారక రామారావు 27వ వర్ధంతిని తెలుగుదేశం పార్టీ ఆధ్వర్యంలో మండల కేంద్రం దమ్మపేటతో పాటు మండలంలో బుధవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఎన్‌టిఆర్ విగ్రహానికి నాయకులు, అభిమానులు పలువురు పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో ఎండి వలీపాషా, గడ్డిపాటి సత్యం, రాయల సూరిబాబు, మోరంపూడి కిరణ్, కొండపల్లి కృష్ణమూర్తి, నాయుడు వీరాస్వామి, గడిపాటి వెంకటకృష్ణారావు, శ్రీనివాసరావు, కణితి లక్ష్మణుడు, కారం నాగేశ్వరావు, సున్నం శ్రీను, పారుపల్లి భద్రం, చిరంజీవి, తెల్లం రామారావు, అల్లాడి అప్పారావు, ఎర్రప్ప తదితరులు పాల్గొన్నారు.

## కంటి వెలుగు శిబిరం ఏర్పాట్లు పూర్తి

### ఆధార్ కార్డుతో హాజరు కావాలి



***కామేపల్లి, జనవరి 18 ప్రభాతవార్త:***
కామేపల్లి మండలం ముచ్చర్ల ప్రభుత్వ ఆరోగ్య ఉపకేంద్రంలో గురువారం 2వ,విడత కంటి వెలుగు శిబిరాన్ని లాంఛనంగా ప్రారంభించేందుకు ఇప్పటికే అన్ని ఏర్పాట్లను పూర్తి చేయడం జరిగిందని ఆ పంచాయితీ సర్పంచ్ జాటోత్ జాయ్ లూసీ బుధవారం తెలిపారు.ఉదయం 9గంటలకు ఎంపీపీ బానోతు సునీత, జడ్పీటీసీ బానోత్ వెంకటప్రవీణ్‌కుమార్‌నాయక్‌ల చేతుల మీదుగా ప్రారంభిస్తున్న ఈ కార్యక్రమంలో అధికారులు, ఉద్యోగులు, ప్రజా ప్రతినిధులు, పంచాయితీ పాలకవర్గ సభ్యులు పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.ప్రజలు అందుబాటులో నెలకొల్పిన శిబిరాన్ని వినియోగించుకోవాలని కోరారు.ఆధార్ కార్డుతో శిబిరానికి హాజరై పేరు రిజిస్టర్ చేసుకొని ఉచితంగా పరీక్షలు చేయించుకొని అవసరమైన వారు వైద్యుల సూచన మేరకు కళ్ళజోళ్ళను పొందాలన్నారు.కాగా శిబిరం విజయవతం కోరుతూ డాక్టర్ నెల్లూరి చందన, హెచ్‌ఈవో బానోత్ దూప్‌సింగ్‌ల సారథ్యంలో వైద్య సిబ్బంది, ఆశా కార్యకర్తలు ముమ్మరంగా ప్రచారం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో నోడల్ అధికారి కోటిరత్నం, పంచాయతీ కార్యదర్శి బి.రవికుమార్, ఏఎన్‌ఎంలు చంద్రిక, ప్రమీలరాణి, పల్లె దవాఖాన వైద్యులు, నేత్ర వైద్య సహాయక నిపుణులు పాల్గొన్నారు.

## అధిక ఫీజులు వసూలు చేస్తున్న విద్యా సంస్థలపై చర్యలు తీసుకోవాలి



***మహబూబాబాద్, జనవరి 18, ప్రభాతవార్త:***
జిల్లాలో కొన్ని ప్రైవేట్ పాఠశాలల యజమానులు చదువుపేరుతో విద్యార్థుల నుండి అధిక ఫీజులు వసూలు చేస్తున్నారని అలాంటి విద్యా సంస్థలపై చర్యలు తీసుకోవాలని ఎస్ఎఫ్ఐ నాయకులు డిమాండు చేశారు. బుధవారం జిల్లా కేంద్రంలోని జిల్లా విద్యాశాఖ కార్యాలయంలో సూపరింటెండెంట్ సురేష్‌కు వినతిపత్రం అందచేశారు. ఈ కార్యక్రమంలో సంఘ నాయకులు పట్ల మధు, గుగులోతు సూర్య ప్రకాష్, గంధసిరి జ్యోతి, బాసు, వీరేందర్, మురళి, మహేష్, ప్రవీణ్, పాల్గొన్నారు.

## కాంగ్రెస్ నాయకుల అరెస్టు హేయనీయం



***అశ్వారావుపేట రూరల్, జనవరి 18 ప్రభాతవార్త:***
కాంగ్రెస్ నాయకులను అరెస్టుచేయడం హేయనీయమైన చర్య అని మండల కాంగ్రెస్ పార్టీ అద్యక్షులు తుమ్మా రాంబాబు పేర్కొన్నారు. బుధవారం జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ టిపిసిసి సభ్యురాలు సున్నం నాగమణి, ములకలపల్లి నాయకులు తాండ్ర ప్రభాకర్‌రావును అక్రమంగా అరెస్టు చేయడాన్ని తాము తీవ్రంగా ఖండిస్తున్నామని అన్నారు. ఇలాంటి అరెస్టులు చేయడమంటే ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేయడమే అవుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో గుమ్మడి శ్రీను, బుక్కూరి బుజ్జిబాబు, రామకృష్ణ, చంద్రరావు, దొరబాబు తదితరులు పాల్గొన్నారు.

## చిలకలగండి హుండీ ఆదాయం లెక్కింపు



***అశ్వారావుపేట రూరల్, జనవరి 18 ప్రభాతవార్త:***
మండల పరిధిలోని వినాయకపురం సమీపంలో వేంచేసి ఉన్న శ్రీ చిలకలగండి ముత్యాలమ్మ తల్లి ఆలయ హుండీ ఆదాయాన్ని బుధవారం లెకి ్కంచడం జరిగింది. దేవాదాయ ధర్మాదాయ శాఖ కొత్తగూడెం డివిజన్ పరిశీలకులు పి బెయిల్‌సింగ్ ఆధ్వర్యంలో ది.20.12.2022 నుండి 18.01.2023 వరకూ వచ్చిన ఆదాయాన్ని లెక్కించగా రూ.53,948లు వచ్చినట్లు తెలిపారు. ఇదిలా ఉండగా జాతర వేలంకు 7రోజులకు సంబంధించి కొబ్బరికాయల దుకాణం, కొబ్బరి చిప్పల పాట కొరకు



వేలపాట నిర్వహించారు. అదే విధంగా సంవత్సర కాలానికి గానను ఆలయం వద్ద కొబ్బరికాయల దుకాణం, టెంట్ హౌస్, మినరల్ వాటర్, హోటల్, కూల్‌డ్రింక్స్, కొబ్బరి చిప్పల పాట, లడ్డూ, పులిహోరలకు సంబంధించిన వేల పాటలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మేనేజర్ బి సూర్య ప్రకాష్, గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు.




## కాంగ్రెస్ శ్రేణుల అక్రమ అరెస్టులకు ఖండన



***దమ్మపేట, జనవరి 18 ప్రభాతవార్త:***
జిల్లా కాంగ్రెస్ పార్టీ శ్రేణుల అక్రమ అరెస్టులను దమ్మపేట మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మద్దిశెట్టి సత్యప్రసాద్ తీవ్రంగా ఖండించారు. బుధవారం దమ్మపేటలో జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ బిఆర్ఎస్ పార్టీ పెట్టుకునే సభలు, సమావేశాలకు జిల్లా కాంగ్రెస్ పార్టీ నాయకుల ఇళ్ళల్లో రాత్రిపూట పోలీసులు జొరబడి వారిని స్టేషన్‌లకు తరలించడం బాదాకరమన్నారు. ప్రజాస్వామిక వ్యవస్థలో ఇలాంటి దుర్మార్గపు చర్యలు చాలా దారుణమైనవి అని అన్నారు. తెలంగాణ రాష్ట్రంలో రాక్షస పాలనకు ఇది ఒక నిదర్శనమని పేర్కొన్నారు. దేశానికి స్వాతంత్ర ్యం తీసుకువచ్చిన పార్టీగా కాంగ్రెస్ పార్టీ నిత్యం ప్రజలలో ఉంటూ, ప్రజా సమస్యలపై పోరాటం చేస్తూనే ఉందన్నారు. ఇప్పటికైనా కళ్ళు తెరచి ఇలాంటి నీచ రాజకీయాలకు స్వస్థి పలకాలని, అక్రమ అరెస్టులను నిర్బంధాలను తాము తీవ్రంగా ఖండిస్తున్నట్లు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పలువురు నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## నేడు రామన్నగూడెం పంచాయతీ బంద్-ధర్నా

***అశ్వారావుపేట రూరల్, జనవరి 18 ప్రభాతవార్త:***



మండలంలోని రామన్నగూడెం గ్రామ పంచాయతీకి జరుగుతున్న వివక్షకు వ్యతిరేకంగా నేడు గ్రామ పంచాయతీలో బంద్, ధర్నా కార్యక్రమాలు నిర్వహించ నున్నట్లు సర్పంచ్ మడకం స్వరూప బుధవారం పేర్కొన్నారు. తాజాగా పంచాయతీలకు భవనాల నిర్మాణం కోసం నిధులు మంజూరి కాగా రామన్నగూడెం గ్రామ పంచాయతీకి ఎందుకు అన్యాయం చేశారో సమాదానం చెప్పాలని అన్నారు. ఉపాధిహామీ పథకంలో జిల్లాలోనే మండలంలోని రామన్నగూడెం పంచాయతీలో 81.55శాతం మంది ప్రజలకు ఉపాధిహామీ పథకంలో పనులను కల్పించిన పంచాయతీ మా పంచాయతీ అని అన్నారు. మా పంచాయతీలో నెలకొన్న సమస్యలపై జూన్ 27న ప్రగతి భవన్‌కి పాదయాత్ర చేయడం తప్పా అని అన్నారు. రాజకీయ కోణంలోనే రామన్నగూడెం గ్రామ పంచాయతీ కార్యాలయంకు భవనం మంజూరి చేయలేదని ఆరోపించారు. జిల్లా కలెక్టర్ రామన్నగూడెం పంచాయతీకి వచ్చి సమస్యలు పరిష్కరించాలని అన్నారు. పంచాయితీపై వివక్షతకు వ్యతిరేకంగా నేడు బంద్, దర్నా కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు.

## ఖమ్మం తరలిన బిఆర్ఎస్ నాయకులు



***అశ్వారావుపేట రూరల్, జనవరి 18 ప్రభాతవార్త:***
ఖమ్మంలో నిర్వహించతలపెట్టిన భారీ బహిరంగ సభకు స్థానిక ఎమ్మెల్యే మెచ్చా నాగేశ్వరరావు ఆధ్వర్యంలో బిఆర్ఎస్ నాయకులు భారీగా తరలివెళ్ళారు. రాష్ట్ర ముఖ్యమంత్రి కెసిఆర్ సారద్యంలో ఇతర రాష్ట్ర ముఖ్యమంత్రులు హాజరౌతుండగా బిఆర్ఎస్ పార్టీ మొదటి బహిరంగ సభకు భారీ జనసమీకరణ చేస్తున్న నేపథ్యంలో వాహన శ్రేణిని స్థానిక ఎంపిపి జల్లిపల్లి శ్రీరామమూర్తి జెండా ఊపి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో సత్యనారాయణ, రాజమోహన్, ఫణీంద్ర, శ్రీనివాసరావు, సత్యవరపు సంపూర్ణ తదితరులు ఉన్నారు.

# ఎన్టీఆర్ ఆశయాల సాధనకు టిడిపి కృషి







**కారేపల్లి, ప్రభాతవార్త, జనవరి 18**

స్వర్గీయ ఎన్టీఆర్ ఆశయాల సాధనకు టిడిపి కార్యకర్తలు పార్టీని అభిమానిస్తున్నారని ఆ పార్టీ రాష్ట్ర ఆర్గనైజింగ్ కార్యదర్శి కనగాల సాంబశివరావు అన్నారు. ఎన్టీఆర్ 27వ వర్ధంతి సందర్భంగా బుధవారం సింగరేణి గ్రామశాఖ అధ్యక్షులు ఎండి యాకూబ్ ఆలీ, కంచి రమేష్‌నాయుడు అధ్యక్షతన ప్రత్యేక కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ముగ్గుల పోటీలు నిర్వహించి విజేతలకు బహుమతులు అందజేయడంతోపాటు అన్నదానం నిర్వహించారు. ముగ్గుల పోటీలో ప్రథమ బహుమతి అఖిల, ద్వితీయ బహుమతి ఉమారాణి, తృతీయబహుమతి సరిత, నాల్గవ బహుమతి వర్షిత, 5వ బహుమతి శ్రావణిలకు అందజేసారు. ఈ సందర్భంగా కనగాల మాట్లాడుతూ పేదల అభ్యున్నతికోసం ఏర్పాటుచేసిన తెలుగు దేశం పథకాలు నేడు ప్రతి పార్టీ అవలంభిస్తుందన్నారు. 8 ఏళ్ల పాటు అధికారంలో లేకపోయినా వాడవాడలా ఎన్టీఆర్ విగ్రహాల ఏర్పాటుతోపాటు జయంతి, వర్ధంతి కార్యక్రమాలను చేపడుతున్న విషయం అందరికీ విదితమేనన్నారు. తెలంగాణలో టిడిపి బలమైన శక్తిగా కార్యకర్తల అభిమానంతో ఎదుగుతుందని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో నాయకులు మండెపూడి శ్రీనివాసరావు, పోలూరి రామారావు, చిన్ని శ్రీనివాసరావు, రమేష్‌నాయుడు, కొండలరావు, దుద్దుకూరి వెంకటేశ్వర్లు, వేముల రాములు పాల్గొన్నారు

### మాదారంలో ఎన్టీఆర్ వర్ధంతి

సింగరేణి మండలం మాదారంలో బుధవారం గ్రామ కమిటి ఎస్‌కె బందెల్లి, లక్ష్మీనారాయణల ఆధ్వర్యంలో ఎన్టీఆర్ 27వ వర్దంతి కార్యక్రమం ఘనంగా నిర్వహించారు ఈ కార్యక్రమంలో సర్పంచ్ అజ్మీరనరేష్‌నాయక్, బిఆర్ఎస్ నాయకులు బాగం నాగేశ్వరరావులతోపాటు పలువురు ఇతర పార్టీల నాయకులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పార్టీ ఏర్పాటుచేసి 3 నెలల కాలంలోనే అధికారంలోకి వచ్చిన టిడిపి ఎన్టీఆర్ సేవలను ఎన్నడూ మరువలేనిదన్నారు నేడు గ్రామీణ ప్రాంతాలలో సైతం పార్టీల పాలన ఇలా ఉంటుందని చూపించిన ఘనత ఎన్టీఆర్‌కే దక్కుతుందన్నారు ఈ కార్యక్రమంలో మంకిన నారాయణ, బాగం వెంకట అప్పారావు, మంగీలాల్, చెరుకూరి వెంకటేశ్వర్లు, శ్రీను, కిలారి వెంకటేశ్వర్లు , తన్నీరు మధుసూధన్, వెంకన్న పాల్గొన్నారు.

# మండలవ్యాప్తంగా ఎన్‌టిఆర్ వర్ధంతి వేడుకలు

## గ్రామాల్లో రెపరెపలాడిన తెలుగుదేశం జెండా

**వైరా, జనవరి18,ప్రభాతవార్త:**

తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపక అధ్యక్షులు, తెలుగుజాతి ముద్దు బిడ్డ ఉమ్మడి, ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి తెలుగువారి ఖ్యాతిని ప్రపంచంలో నలుమూలల విస్తరించిన మహానుభావుడు కీర్తిశేషులు నందమూరి తారక రామారావు 27వ వర్ధంతిని వైరా మండలవ్యాప్తంగా అన్ని గ్రామాల్లో ఘనంగా నిర్వహించారు. వైరాలోని ఎన్‌టిఆర్ విగ్రహాలకు పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. జెండా ఆవిష్కరణ చేశారు. మండల కేంద్రంలోని తెలుగుదేశం పార్టీకార్యాలయంలో మండల అధ్యక్షులు చెరుకూరి చలపతిరావు ఆధ్వర్యంలో వర్ధంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. పట్టణంలో బైక్ ర్యాలీ నిర్వహించారు. అనంతరం మురళీకృష్ణ హాస్పిటల్ జాగృతి హాస్పిటల్ కవిత హాస్పిటల్‌లో 60 మంది రోగులకు పాలు పండ్లు అందించారు.





గొల్లెనపాడు గ్రామంలో వైరాలో అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. గండగలపాడు గ్రామంలో 120 మంది వృద్ధులకు దుప్పట్లు అందించారు. ఈ సందర్భంగా తెలుగుదేశం నాయకులు మాట్లాడుతూ తెలుగుజాతి ఉన్నంత వరకు నందమూరి తారక రామారావు పేరు చిరస్థాయిగా నిలుస్తుందని, ఉమ్మడి తెలుగు రాష్ట్రాల్లోనే కాకుండా ప్రపంచంలోని పలు దేశాల్లో ఉన్న తెలుగు వారందరూ కూడా నేడు వర్ధంతి వేడుకలను జరుపుకుంటున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో వైరా పట్టణ తెదేపా అధ్యక్షులు కిలారు సురేందర్, పట్టణ సెక్రటరీ పరసా రామకృష్ణ, తెలుగు యువత అధ్యక్షులు నూకవరపు అయ్యప్పచౌదరి, సీనియర్ తెలుగుదేశం పార్టీ నాయకులు మందడపు మధుసూదన్‌రావు, ఉయ్యూరు అప్పారావు, చిట్యాల పుల్లయ్య, రాయల నారాయణరావు, మోత్కూరి వెంకటేశ్వరరావు, మేదరమెట్ల పూర్ణచందర్‌రావు, సూర్యదేవర వెంకటకృష్ణ, బోడేపూడి మురళి, తుల్లూరి కోటేశ్వరరావు, కోటదాసు, తెలుగు మహిళా నాయకురాలు స్రవంతి, మామిళ్ళపల్లి రమేష్, కొండపల్లి లింగమ్మ, చావా కాంతారావు, చావా నారాయణరావు, హరి రమేష్, పరుచూరి రాము, కందుల శ్రీను, చింతల శ్రీనివాసరావు, సుబ్బు శ్యామ్ సుందర్ తదితరులు పాల్గొన్నారు.

# ఖమ్మం సభకు తరలివెళ్లిన బిఆర్ఎస్ శ్రేణులు

**వైరా, జనవరి18,ప్రభాతవార్త:**

వైరా మున్సిపాలిటీ పరిధిలోని మున్సిపాలిటీ కౌన్సిలర్లు, నాయకులు ఆధ్వర్యంలో బిఆర్ఎస్ బహిరంగ సభకు తరలివెళ్లారు. 5వ వార్డు కౌన్సిలర్ మాదినేని సునీత, మాదినేని దుర్గాప్రసాద్ ఆధ్వర్యంలో చలో ఖమ్మం జై కెసిఆర్ నినాదాలతో కార్యకర్తలు, మహిళలు పెద్ద సంఖ్యలో కార్యకర్తలతో భారతీయ రాష్ట్ర సమితి బహిరంగ సభకు తరలివెళ్లారు. 6వ వార్డులో డాక్టర్ కాపా మురళీకృష్ణ, లగడపాటి ప్రభాకర్, లగడపాటి లక్ష్మీరాజ్యం, సూర్యదేవర వింద్యారాణి, శ్రీధర్ ఆధ్వర్యంలో భారీ ర్యాలీగా ఇందిరమ్మ కాలనీ నుండి ఆటోల్లో ప్రధాన వీధుల్లో సభకు తరలివెళ్లారు. గండగలపాడు బిఆర్ఎస్ పార్టీ నాయకులు కర్నాటి హనుమంతరావు ఆధ్వర్యంలో ట్రాక్టర్‌లతో సభకు తరలివెళ్లారు. తరలివెళ్లిన వారిలో బిఆర్ఎస్ నాయకులు తోటకూర శ్రీకాంత్, సత్యనారాయణ, 5వ వార్డు నాయకులు, కార్యకర్తలు మెదరమెట్ల శ్రీనివాసరావు, నల్లమోతు లక్ష్మీనారాయణ, పుప్పాల అనంతరామయ్య, మాదినేని సత్యనారాయణ, ఇందిరమ్మ కాలనీ కార్యకర్తలు నాని, కృష్ణ, బ్రహ్మం, నర్సింహారావు పాల్గొన్నారు.



### మదన్‌లాల్ ఆధ్వర్యంలో భారీగా తరలిన బిఆర్ఎస్ శ్రేణులు

మాజీ శాసనసభ్యులు బానోతు మదన్‌లాల్ ఆధ్వర్యంలో బుధవారం బిఆర్ఎస్ శ్రేణులు నియోజకవర్గ వ్యాప్తంగా పెద్ద ఎత్తున ఖమ్మం తరలివెళ్లారరు. బిఆర్ఎస్ పార్టీ ఆవిర్భవించిన తర్వాత తొలిసారిగా ఖమ్మంలో జరిగిన ఆవిర్భావ సభలో ముఖ్యమంత్రి కెసిఆర్ పాల్గొనడంతో వైరా నియోజకవర్గం నుంచి బిఆర్ఎస్ శ్రేణులు పెద్ద ఎత్తున మదన్‌లాల్ ఆధ్వర్యంలో తరలివెళ్లారు. దీంతో బిఆర్ఎస్ శ్రేణులు పెద్ద ఎత్తున వాహనాల్లో కెసిఆర్ సభకు తరలివెళ్లడంతో బానోతు మదన్‌లాల్ ప్రతిఒక్కరికి కృతజ్ఞతలు తెలియజేశారు.




## బిఆర్ఎస్ సభకు తరలిన మండల నేతలు



**కారేపల్లి, ప్రభాతవార్త, జనవరి 18**

ఖమ్మంలో బుదవారం నిర్వహించిన బిఆర్ఎస్‌పార్టీ ఆవిర్బావ సభకు సింగరేణి మండలం నుండి భారీ సంఖ్యలో ప్రజలు పలు వాహనాల ద్వారా తరలివెళ్లారు. మండల పార్టీ అధ్యక్ష కార్యదర్శులు పెదబోయిన ఉమాశంకర్, ఇస్లావత్ బన్సీలాల్‌ల ఆధ్వర్యంలో నేతల సమన్వయంతో పదివేల మందికి పైగా ప్రజలు వివిధ పంచాయతీల నుండి తరలివెళ్లారు. గ్రామ కమిటిలు, సర్పంచ్‌లు, ఎంపిటిసిలు, ముఖ్యనేతలు బహిరంగసభకు జనాన్ని తరలించే క్రమంలో చేసిన కృషిని అభినందించారు. ఈ కార్యక్రమంలో ముత్యాల సత్యనారాయణ. తోటకూరి పిచ్చయ్య, ఎంపిపి శకుంతల, రావూరి శ్రీనివాసరావు, బానోతు కుమార్, మల్లెల నాగేశ్వరరావు, దుగ్గినేనని శ్రీనివాస్, పిల్లి వెంకటేశ్వర్లు, బిందె రమేష్, పాల్గొన్నారు.

## 14వ వార్డు నుంచి సభకు తరలిన కార్యకర్తలు

**వైరా, జనవరి18,ప్రభాతవార్త:**

ఖమ్మంలో భారతీయ రాష్ట్ర సమితి బహిరంగ సభకు వైరా



మున్సిపాలిటీ పరిధిలోని 14వ వార్డు కౌన్సిలర్ డాక్టర్ కోటయ్య ఆధ్వర్యంలో ఖమ్మం బహిరంగ సభకు ఇందిరానగర్ కాలనీ, ఎస్టీ కాలనీకి చెందిన ఆటోలు, ట్రాక్టర్‌లతో సుమారు 500 మంది మహిళలు, కార్యకర్తలు, నాయకులు చలో ఖమ్మం నినాదాలతో భారీగా తరలివెళ్లారు. ఇందిరానగర్ కాలనీ నుండి రింగు రోడ్డు సెంటర్ వరకు భారీ ర్యాలీతో ఇందిరానగర్ కాలనీ వద్ద కౌన్సిలర్ డాక్టర్ కోటయ్య జెండా ఊపి ర్యాలీని ప్రారంభించారు. ఈ కార్యక్రమంల పార్టీ నాయకులు పమ్మి తిరుమలరావు, కొమ్ము లక్ష్మణ్, మోదుగు మధు, పమ్మి విజయరాజు, కొమ్ము నారాయణ, పమ్మి వెంకటేశ్వర్లు, తాళ్ళూరి కృష్ణ, పమ్మి రామకృష్ణ, కొమ్ము రవి, కొమ్ము సురేష్, పమ్మి గురువులు, మోదుగు రాంబాయి, కరిస సామ్రాజ్యం, మోదుగు గురవమ్మ, పమ్మి మరియమ్మ, పమ్మి వెంకటరత్నం, కొమ్ము రవణ, కొమ్ము సావిత్రి పాల్గొన్నారు.

## ఫణితి ఉష, సైదులు ఆధ్వర్యంలో ఖమ్మం తరలిన బిఆర్ఎస్ శ్రేణులు



**వైరా, జనవరి18,ప్రభాతవార్త:**

వైరా మున్సిపాలిటీ పరిధిలోని 7వ వార్డులో ఆ వార్డు కౌన్సిలర్ ఫణితి ఉష, సైదులు, వైరా మత్స్యశాఖ సొసైటీ అధ్యక్షులు షేక్ రహీం ఆధ్వర్యంలో బిఆర్ఎస్ శ్రేణులు బుధవారం పెద్ద ఎత్తున ఖమ్మంలో జరిగిన ముఖ్యమంత్రి కెసిఆర్ బహిరంగ సభకు తరలివెళ్లారు. అనంతరం నిర్వహించిన ర్యాలని మార్క్‌ఫెడ్ రాష్ట్ర వైస్ చైర్మన్ బొర్రా రాజశేఖర్, వైరా మున్సిపాల్ చైర్మన్ సూతకాని జైపాల్ ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో మధు, పెద్ద ఎత్తున యువత పాల్గొన్నారు.

# సబ్బండ కులాలు సమష్టిగా పోరాటం చేయాలి

*తల్లాడ, జనవరి 18, ప్రభాతవార్త*

తెలంగాణ రాష్ట్రంలో 90 శాతంకు పైగా ఉన్న బీసీ, ఎస్సీ, ఎస్టీ సబ్బండ కులాలు రాజ్యాధికారం కోసం సమిష్టిగా, ఐకమత్యంగా పోరాటం చేయాలని డిఎస్‌పి రాష్ట్ర అధ్యక్షులు డా. విశారదన్ మహారాజ్ పిలుపునిచ్చారు. బుధవారం తల్లాడ మండల కేంద్రంలో డీఎస్పీ జెండా, శిలాఫలకం ఆవిష్కరించారు. అనంతరం మాట్లాడుతూ మెజారిటి వర్గాలైన బీసీ, ఎస్సీ, ఎస్టీలు కొన్ని వేల సంవత్సరాలుగా అగ్రకుల మైనార్టీ నాయకులకు ఓట్లు వేసి పౌష్టికాహారలోపం, రక్తహీనత, నిరుద్యోగం,





నిరక్షరాస్యత పేదరికంలో మగ్గుతూ జీవిస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. రాబోవు రోజుల్లో కమ్మ, వెలమ, రెడ్డి కులాలపై అణగారిన వర్గాలతో అసలు సిసలైన రాజకీయాలు చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ప్రధాన కార్యదర్శి దుర్గా ప్రసాద్, జిల్లా ఇంఛార్జి శంకర్, గిరి, సంజీవ, పలువురు బీసీ, ఎస్సీ, ఎస్టీ నాయకులు పాల్గొన్నారు.

## ఓసీ ప్రభావిత గ్రామాలలో పనులు పరిశీలించిన జీఎం

*సత్తుపల్లి,జనవరి 18, ప్రభాతవార్త:*

కిష్టారం ఓపన్‌కాస్టు గని ప్రభావిత గ్రామాలలో జరుగుతున్నటువంటి సివిల్ ఇంజనీరింగ్ నిర్మాణ పనులు మరియు ఓసీలోని బొగ్గు ఉత్పత్తి, ఉత్పాధకత తీరుపై కొత్తగూడెం సింగరేణి ఏరియా జనరల్ మేనేజర్ జక్కం రమేష్ బుధవారం పరిశీలించారు. కిష్టారం ఓసీలోని కార్మికులు, ఉద్యోగులకు వాహనాలు పార్కింగ్‌కు నిర్మిస్తున్నటువంటి షెడ్‌ను పరిశీలించారు. అలాగే ప్రాజెక్టు అధికారి మరియు సింగరేణి ఉద్యోగుల కోసం నిర్మిస్తున్న నూతన భవన నిర్మాణ పనులు మరియు ఇతర రిపేర్ షెడ్లను త్వరగా పూర్తి చేయాలని సివిల్ ఏజిఎం సూర్యనారాయణను జిఎం కోరారు. అదే విధంగా జగన్నాధపురంలో ఉంటున్న ఓసీ నిర్వాసితుల ఆర్ అండ్ ఆర్ సెంటర్‌ను పరిశీలించి కిష్టారం రైతులు కోరిన మేరకు వెంటనే కాలువ కట్ట మరియు ఆర్ అండ్ ఆర్ సెంటర్‌లో ఉన్న కాలువను వెడల్పు చేసే పనులు త్వరగా పూర్తి చేయాలని అధికారులను జీఎం రమేష్ కోరారు. అదే విధంగా కిష్టారం ఓసీలోని బొగ్గు ఉత్పత్తి, ఉత్పాధకత మరియు సేఫ్టీ మరియు బొగ్గు రవాణా గురించి ప్రభావిత గ్రామాలైన కిష్టారం



జగన్నాధపురం గ్రామ ప్రజలకు కంపెనీ పరంగా చేయాల్సిన పనులను జీఎం సమీక్షించారు. ముఖ్యంగా కిష్టారం ఓసీ నుంచి బొగ్గు రవాణ పెంచాలని ప్రాజెక్టు అధికారి ఎంఎ నర్సింహారావును కోరడం జరిగింది. ఈ కార్యక్రమంలో ప్రాజెక్టు అధికారి ఎంవి. నర్సింహారావు, మేనేజర్ ఎం. వెంకటేశ్వర్లు, ఏజీఎం సివిల్ సూర్యనారాయణ, ఎస్ఇ సివిల్ మధీనాపాషా, సీనియర్ సెక్యూరిటీ ఆఫీసర్ రమణారెడ్డి, ఏరియా ఎన్విరాన్మెంట్ అధికారి సత్యనారాయణ, సర్వే అధికారి శ్రీనివాస్, వెల్ఫేర్ అధికారి సంధీప్, ఆర్ అండ్ ఆర్ కమిటీ బాధ్యులు ఆశీర్వాదం తదితరులు పాల్గొన్నారు.

# ఎన్టీఆర్‌కు భారత రత్న అవార్డు ఇవ్వాలి

*సత్తుపల్లి, జనవరి 18, ప్రభాతవార్త:*

ఉమ్మడి ఆంధ్ర ప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి, తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపక అధ్యక్షులు స్వర్గీయ నందమూరి తారక రామారావు వర్ధంతి వేడుకలు సత్తుపల్లి పట్టణంతో పాటు పలు గ్రామాలలో బుధవారం ఘనంగా నిర్వహించారు. సత్తుపల్లి పట్టణంలోని ప్రధాన రహదారి వద్ద ఏర్పాటు చేసిన స్వర్గీయ ఎన్టీఆర్ విగ్రహానికి మున్సిపల్ చైర్మన్ కూసంపూడి మహేష్, జిల్లా గ్రంథాలయ చైర్మన్ కొత్తూరు ఉమా మహేశ్వరరావు, డీసీసీబీ డైరెక్టర్ చల్లగుండ్ల కృష్ణయ్య ఆధ్వర్యంలో ఎమ్మెల్యే సండ్ర వెంకట వీరయ్య పూల మాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. రాజకీయాలకు సరికొత్త నిర్వచనాన్ని ఇచ్చి ప్రజలను రాజకీయంగా చైతన్యవంతుల్ని చేసి ప్రజల మనసులలో చెరగని ముద్ర వేసుకున్న సర్గీయ ఎన్టీ రామారావుకు కేంద్ర ప్రభుత్వం భారత రత్న అవార్డు ఇచ్చి ఆయనను గౌరవించాలని ఎమ్మెల్యే సండ్ర అన్నారు. ఈ కార్యమంలో మున్సిపల్ వైస్ చైర్ పర్సన్ తోట





సుజలారాణి, కౌన్సిలర్‌లు మట్టా ప్రసాద్, వీరపనేని రాధిక బాబి, షేక్. చాంద్‌పాషా, అనీల్, ప్రవీణ్ కుమార్, టీఆర్ఎస్ పట్టణ అధ్యక్ష, కార్యదర్శులు ఎస్‌కె.రఫీ, మల్లూరు అంకం రాజు, బీఆర్ఎస్ మండల యూత్ అధ్యక్షులు వల్లభనేని పవణ్ పాల్గొన్నారు.

**ఎన్టీఆర్ సంఘం ఆధ్వర్యంలో :**

నట రత్న ఎన్టీ రామారావు అభిమానుల సంఘం ఆధ్వర్యంలో స్వర్గీయ ఎన్టీ రామారావు 27వ వర్ధంతి సందర్భంగా అభిమానులు ఆయన చిత్ర పటానికి పూల మాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఉమ్మడి ఖమ్మం జిల్లా ఎన్టీఆర్ అభిమానుల సంఘం గౌవర అధ్యక్షులు మహదేవ మాధవాచారి ఆధ్వర్యంలో బుధవారం ఎ న్టీ. రామారావు చిత్ర పటానికి పూల మాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీని ఏర్పాటు చేసిన 9 నెలల కాలంలోనే ఉమ్మడి ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రంలో ప్రభుత్వ పగ్గాలు చేపట్టి ప్రజా సంక్షేమ పథకాలు ప్రవేశ పెట్టి ప్రజలలో రాజకీయ చైతన్యాన్ని తీసుకొచ్చిన దేశంలోనే ఏకైక ముఖ్యమంత్రి స్వర్గీయ ఎన్టీ రామారావు అని ఈ సందర్భంగా ఆయన కొనియాడారు. ఎన్టీఆర్ ఉమ్మడి ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రంలో బడుగు, బలహీన వర్గాల సంక్షేమం కోసం ప్రవేశ పెట్టిన పథకాలు, రెవెన్యూ మరియు ప రిపాలన విధానంలో ఎన్నో సంస్కరణలు తీసుకొచ్చినటువంటివి నేడు స్థిర స్థాయిగా నిలిచిపోయాయని ఈ సందర్భంగా మాధవ చారి అన్నారు. ఈ కార్యక్రమంలో ఎన్టీఆర్ అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

## తల్లాడ నుండి తరలిన టీఆర్ఎస్ శ్రేణులు

*తల్లాడ, జనవరి 18, ప్రభాతవార్త*

ఖమ్మంలో బుధవారం జరిగిన బీఆర్ఎస్ పార్టీ బహిరంగ సభకు తల్లాడ మండలం నుండి టీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు తరలివెళ్ళారు. మండల పార్టీ అధ్యక్షులు రెడ్డెం వీరమోహన్‌రెడ్డి, ఎంపిపి దొడ్డా శ్రీను, జట్పీటిసి దిరిశాల ప్రమీల ఆయా గ్రామాల్లో ర్యాలీకు జెండా ఊపి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో దూపాటి భద్రరాజు, డి. వెంకట్‌లాల్, దగ్గుల శ్రీనివాసరెడ్డి, పెరిక నాగేశ్వరరావు, చల్లా నాగులు, జివిఆర్, గుండ్ల వెంకటేశ్వర్లు, నరేష్‌రాజు, రాజశేఖర్‌రెడ్డి, రఘు తదితరులు పాల్గొన్నారు.



## క్యాలెండర్ ఆవిష్కరించిన జేవీఆర్ ఓసీ పీవో

*సత్తుపల్లి, జనవరి 18, ప్రభాతవార్త:*

సత్తుపల్లి జలగం వెంగళరావు ఓపన్ కాస్టులో గిరిజన సంక్షేమ సంఘం నూతన క్యాలెండర్‌ను ఆ సంఘం కొత్తగూడెం బ్రాంచ్ గౌవర అధ్యక్షులు కె. రామ్‌దాస్, వర్కింగ్ ప్రెసిడెంట్ ధార భీమయ్య, జాయింట్ సెక్రటరీ ఎం. రమేష్, ఫిట్ సె క్రటరీ భాస్కర్ లాల్ ఆధ్వర్యంలో ఓసీ ప్రాజెక్టు అధికారి ఎస్. వెంకటాచారి ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో ఎ స్ఎం బి. శ్రీనివాసరావు, ప్రాజెక్టు ఇంజనీర్ దక్షిణమూర్తి మరియు గిరిజన సంక్షేమ సంఘం నాయకులు బి. రాజారామ్, వీరభద్రు, సురేష్, రమేష్, భద్రు, మరియు బాలకృష్ణ తదితరులు పాల్గొన్నారు.




## కేసీఆర్ సభకు మండలం నుండి 12 వేల మంది



*కల్లూరు, జనవరి 18, ప్రభాతవార్త*

ముఖ్యమంత్రి కేసీఆర్ బహిరంగ సభకు కల్లూరు మండలం నుంచి 12 వేల మందిని తరలించినట్లు మండల పార్టీ నేతలు ఎంపిపి బీరవల్లి రఘు, జట్పీటీసీ కట్టా అజయ్‌కుమార్, మండల పార్టీ అధ్యక్షులు పాలెపు రామారావు, లక్కినేని రఘు, పసుమర్తి చందర్‌రావులు తెలిపారు. బుధవారం అధిక సంఖ్యలో చిన్నకోరుకొండి, చెన్నూరు, కల్లూరు, పేరువంచ, బత్తులపల్లి, ముచ్చారంతో పాటు పలు గ్రామ పంచాయితీల నుండి అధిక సంఖ్యలో తరలివెళ్ళారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్‌లు, ఎంపిటిసిలతో పాటు కార్యకర్తలు, నాయకులు, అభిమానులు ఖమ్మం సభకు తరలివెళ్ళారు.

## కల్లూరులో ఘనంగా ఎన్టీఆర్ వర్ధంతి వేడుకలు



*కల్లూరు, జనవరి 18, ప్రభాతవార్త*

మాజీ ముఖ్యమంత్రి నందమూరి తారకరామారావు 27వ వర్ధంతి వేడుకలను బుధవారం కల్లూరు మండలంలో ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా టిడిపి కార్యకర్తలు, నాయకులు, అభిమానులు పాల్గొని ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాలలు వేసి, ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్రాలలో రాజకీయంగా అభివృద్ధి పరంగా మండలాల అభివృద్ధి, గ్రామాల అభివృద్ధి పలు సంక్షేమ పథకాలు పట్ల చేసిన సేవలను కొనియాడుతూ నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో కాకర్ల రంగారావు, హరిబాబు, పోటు శ్రీను, విజయదాసు, ఏడుకొండలు, ఆయా గ్రామాల నాయకులు, కార్యకర్తలు, పాల్గొన్నారు.

## ప్రజాపంథా నాయకుల అక్రమ అరెస్ట్

*తల్లాడ, జనవరి 18, ప్రభాతవార్త*

ముఖ్యమంత్రి కేసీఆర్ పర్యటన సందర్భంగా సీపీఐ (ఎంఎల్) ప్రజాపంథా నాయకులను ముందస్తుగా అరెస్టు చేయడం ప్రజాస్వామ్యానికి హాని అని సీపీఐ (ఎంఎల్) ప్రజాపంథా ఖమ్మం జిల్లా నాయకులు ఎస్‌కె. లాల్‌మియా అన్నారు. ప్రజల పక్షాన పోరాడే సీపీఐ (ఎంఎల్) ప్రజాపంథా అంటేనే కేసీఆర్ వణికిపోతున్నారన్నారు. బీఆర్ఎస్ పార్టీ పేరుతో ఖమ్మంలో సభ పెట్టి మరోసారి ప్రజలను జాతీయ స్థాయిలో మరోసారి తెలంగాణ ప్రజలను మోసం చేస్తున్నారని, ఇలాంటి పార్టీలు ప్రజలు, ప్రజాస్వామ్యవాదులు ఎన్నికలలో బుద్ధి చెప్పాలన్నారు.

## తల్లాడలో ఘనంగా ఎన్టీఆర్ వర్ధంతి

*తల్లాడ, జనవరి 18, ప్రభాతవార్త*



తల్లాడలోఎన్టీఆర్ వర్ధంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. బుధవారం టిడిపి స్థూపం వద్ద ఎన్టీఆర్ చిత్రపటానికి టిడిపి సీనియర్ నాయకులు సరికొండ శ్రీనివాసరాజు నివాళులర్పించారు. అనంతరం స్వీట్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో నాసగోని సురేష్, కొమ్మినేని రాము, మొక్కా కృష్ణార్జున్, దగ్గుల శ్రీనివాసరెడ్డి తదితరులు పాల్గొన్నారు

# ఖమ్మం బహిరంగ సభకు భారీగా తరలివెళ్ళిన బిఆర్ఎస్ శ్రేణులు

*నేలకొండపల్లి, జనవరి 18 (ప్రభాతవార్త):* ఖమ్మం నగరంలో జరుగుతున్న బిఆర్ఎస్ ఆవిర్భావ సభకు బుధవారం నేలకొండపల్లి మండలం నుంచి మండల బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు ఉన్నం బ్రహ్మయ్య నాయకత్వంలో అన్ని గ్రామాల నుండి బిఆర్ఎస్ శ్రేణులు భారీ సంఖ్యలో వాహనాలలో తరలివెళ్ళారు. బిఆర్ఎస్‌పార్టీ జండాలు కట్టిన వాహనాలలో పార్టీ నాయకులు, కార్యకర్తలు నినాదాలు చేస్తూ కేరింతలు కొడుతూ ఉత్సాహంతో తరలి వెళ్ళారు. ఈ కార్యక్రమంలో జెడ్పీ వైస్‌చైర్మన్ మరికంటి ధనలక్ష్మీ, నేలకొండపల్లి ఎంపిపి వజ్జా రమ్య, వ్యవసాయ మార్కెట్ కమిటి చైర్మన్ నంబూరి శాంత, సిడిసి చైర్మన్ నెల్లూరి లీలాప్రసాదు, పైనంపల్లి, నేలకొండపల్లి, నాచేపల్లి





పిఏసిఎస్‌ల చైర్మన్‌లు డాక్టర్ నాగుబండి శ్రీనివాసరావు, కోటి సైదారెడ్డి, తన్నీరు సత్యనారాయణ, వివిద దేవాలయాల చైర్మన్‌లు రాయపూడి శ్రీనివాసరావు, కూరాకుల నాగేశ్వరరావు, రాజపుత్ర శ్రీనివాససింగ్, బాజా నాగేశ్వరరావు, మండల పరిషత్ కోఆప్షన్ మెంబర్ ఎండి వాజిద్, స్థానిక పట్టణ బిఆర్ఎస్ అధ్యక్షుడు వంగవేటి నాగేశ్వరరావు, కార్యదర్శి గొలుసు రవి, మండల బిఆర్ఎస్ నాయకులు వజ్జా శ్రీనివాసరావు, మరికంటి రేణుబాబు, నంబూరి సత్యనారాయణ, కోటి శ్రీనివాసరావు, కుడా కొండా కనకప్రసాదు, కాటూరి ప్రసాదు, మోర మల్లయ్య, కైలాసపు వెంకటేశ్వర్లు, పగిడికత్తుల రాంబాబు, ఆదాం తదితరులు పాల్గొన్నారు.

## మృతుల కుటుంబాలకు వైఎస్ షర్మిల ఆర్థిక సాయం

*నేలకొండపల్లి, జనవరి 18 (ప్రభాతవార్త):* ఇటీవల చెరువుమాధారం గ్రామం నందు వివిద కారణాలతో మృతి చెందిన ముప్పటి ఎలగొండ, నాగవల్లి వెంకటరెడ్డి, తంగెళ్లపల్లి రంగమ్మ మృతులను పురస్కరించుకుని వెస్సార్‌టిపి అధినేత్రి వైఎస్ షర్మిల ఆదేశాల మేరకు బుధవారం ఆయా మృతుల కుటుంబాలను వైఎస్ షర్మిల వ్యక్తిగత సహాయకుడు నంద్యాల రవీందర‌రెడ్డి కల్సి ఒక్కో కుటుంబానికి రూ.25వేలు చొప్పున ఆర్థిక సహాయంను అందచేసారు. ఈ కార్యక్రమంలో వైఎస్సార్‌టిపి పాలేరు నియోజకవర్గం అధికార ప్రతినిధి పసుపులేటి సైదులు, మండల నాయకులు బోయిన ఉపేందర్, సూరేపల్లి శ్రీను, గుడవర్తి స్వరూపారాణి,



జిడుగు గోపి, పరిటాల లక్ష్మణ్, వరదరాజు తదితరులు పాల్గొన్నారు.

# ఖమ్మం బహిరంగ సభకు భారీగా తరలిన గులాబీ శ్రేణులు

*నర్సంపేట, జనవరి 18, (ప్రభాతవార్త)* ముఖ్యమంత్రి కేసిఆర్ అధ్యక్షతన ఖమ్మంలో జరుగుతున్న భారీ బ హిరంగ సభకు నర్సంపేట ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్‌రెడ్డి ఆదేశాల మేరకు నర్సంపేట నియోజకవర్గం పట్టణ కేంద్రం నుండి భారీగా బయలుదేరి వెళ్లారు. బయలుదేరిన ముఖ్యనాయకుల్లో జడ్పిఫ్లోర్‌లీడర్ పెద్ది స్వప్న, బిఆర్ఎస్ పార్టీ పట్టణ అధ్యక్షులు నాగెల్లి వెంకటనారాయణగౌడ్, మండల పార్టీ అధ్యక్షుడు నామాల సత్యనారాయణ, మున్సిపల్ చైర్ పర్సన్ గుంటి రజినికిషన్, వైస్ చైర్మన్ మునిగాల వెంకట్‌రెడ్డి ఆధ్వర్యంలో నర్సంపేట పట్టణ, మండల కమిటీ, మున్సిపల్ కౌన్సిలర్స్, వార్డు అధ్యక్షులు అనుబంధ సంఘాల అధ్యక్షులు పార్టీ ముఖ్య కార్యకర్తలు ఖమ్మం సభకు బయలుదేరారు.

**నల్లబెల్లిలో...**

బుదవారం ఖమ్మం జిల్లా కేంద్రంలో ఏర్పాటు చేసిన బిఆర్ఎస్ భారీ బహిరంగ సభకు నల్లబెల్లి





మండలం నుండి ఆ పార్టీ శ్రేణులు భారీగా బయల్దేరారు. మండల కేంద్రం మీదుగా సమీప జాతీయ రహదారిపై టిఆర్ఎస్ మండల కన్వీనర్ ఊడ్గుల ప్రవీణ్‌గౌడ్, మాజీ మండల అధ్యక్షుడు బానోతు సారంగపాణిలు జెండా ఊపి పార్టీ శ్రేణులను బహిరంగ సభకు తీసుకెళ్లారు. ఈ కార్యక్రమంలో పార్టీ సీనియర్ నాయకులు, మాజీ ప్రజాప్రతినిధులు, ప్రస్తుత ప్రజాప్రతినిధులు, పార్టీ నాయకులు, కార్యకర్తలు ఉన్నారు.

**దుగ్గొండిలో...**

ఖమ్మంలో జరిగే బీఆర్ఎస్ సభకు గ్రామాల నుండి భారీగా తరళి బుదవారం వెళ్లారు. ఖమ్మంలో జరిగే బహిరంగ సభకు ఎంపిపి కాట్ల కోమల బధ్రయ్య మండల పార్టీ అధ్యక్షులు సుకినె రాజేశ్వర్‌రావులు, సర్పంచ్‌లు పల్లాటి భవాని కేశవరెడ్డి, మొగ్గం మహేందర్ ఇట్లబోయిన స్వామి, ఎంపిటిసిలు పిండి కుమారస్వామి, మోర్తాల రాజు, బిఆర్ఎస్ నాయకులు దొనపాటి జనార్ధన్‌రెడ్డి శంకర్, తోటకూరి శ్రీనివాస్, పాలడుగుల శివ, మోడెం రాజమౌళి, సింగతి రాజన్న, కూస రమేష్, గుండెకారి రంగారావు, నల్లబెల్లి శోభన్‌బాబు, గుడిపెల్లి జనార్ధన్‌రెడ్డి, తోటకూరి రాజు, జంగ రాజిరెడ్డి, నాగరబోయిన మోహన్, ధర్మారెడ్డి, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# యుగ పురుషుడు ఎన్‌టిరామారావు

*నల్లబెల్లి, జనవరి 18, (ప్రభాతవార్త)* మాజీ ముఖ్యమంత్రి స్వర్గీయ నందమూరి తారకరామారావు నటనలలో నట సార్వభౌముడు అని, ఉమ్మడి ఆంధ్రప్రదేష్, దేశ ప్రజల మన్ననలను పొందిన యుగ పురుషుడు అని తెలుగుదేశం పార్టీ నాయకులు పేర్కొన్నారు. మండల కేంద్రంలోని ఎన్‌టిఆర్ 27వ వర్ధంతి కార్యక్రమాన్ని బస్టాండు కూడలిలో బుదవారం ఘనంగా నిర్వహించారు. ముందుగా ఆ మహనుభావుడి చిత్రపటానికి పూలమాల వేసి ఘన నివాళి అర్పించారు. అనంతరం తెలుగుదేశం పార్టీ నల్లబెల్లి మండల బాధ్యులు మురికి రవీందర్‌గుప్తా, వల్లె పర్వతాలులు మాట్లాడుతూ తెలుగు ప్రజలకు పరిపాలన అందుబాటులో ఉండాలని దృడ సంకల్పంతో మండల విధానాన్ని దేశంలోనే ప్రప్రథమంగా



ఉమ్మడి తెలుగు రాష్ట్రాలలో ప్రవేశపెట్టిన మహనీయుడు ఎన్‌టిఆర్ అని వారు గుర్తు చేశారు. ప్రభుత్వం ప్రతిశాఖలో అధికారులు ప్రజలకు జవాబుదారితనంగా నిరంతరం కొనసాగాలని పటిష్టమైన పథకాన్ని ప్రవేశపెట్టిన ఘనుడు అని అన్నారు. నిరుద్యోగ యువతకు ఉపాధి కల్పించే విధంగా గ్రామోదయ పథకం అనే పేరుతో కొత్త పథకాన్ని ప్రవేశపెట్టి చిన్నపాటి పరిశ్రమలు వ్యాపారాలకు సంబందించిన సౌకర్యాలను యువతకు చేయూతనిచ్చే విధంగా వారికి ఆర్థిక తోడ్పాటును అందించాడని వారు పేర్కొన్నారు. ఆ మహనీయుని ఆశయ సాధన కోసం నేటి యువత ముందుకు సాగాలని వక్తలు పిలుపునిచ్చారు. అనంతరం బస్టాండు కూడలిలో గల ప్రయాణికులకు పండ్లు, బ్రెడ్ పంపిణి కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ కార్యక్రమంలో స్థానికులు నీలం సుధాకర్, మనుగొండ ప్రసాద్, జక్కుల రవి, కనకం కొర్నేల్, భాస్కర్, శ్రీను, రవి, రాజు, మహేష్, సురేష్ తదితరులు పాల్గొన్నారు.




## అమరవీరుల స్ఫూర్తితో మరింత ఉధృతంగా ప్రజా ఉద్యమాలు



*నేలకొండపల్లి, జనవరి 18 (ప్రభాతవార్త):* అమరవీరుల స్ఫూర్తితో ప్రజా ఉద్యమాలను మరింతగా ఉధృతం చేయాలని నేలకొండపల్లి మండల సిపిఎం కార్యదర్శి కేవి రామిరెడ్డి పిలుపు నిచ్చారు. బుధవారం నేలకొండపల్లి లోని రావెళ్ళ భవన్ నందు పట్టణ సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో అమరవీరులు మచ్చా వీరయ్య, వెలగపూడి కృష్ణమూర్తిల 74వ వర్ధంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. తొలుత అమరవీరులు మచ్చా వీరయ్య, వెలగపూడి కృష్ణమూర్తిల చిత్రపటాలకు సిపిఎం నాయకులు పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా జరిగిన సభలో కేవి రామిరెడ్డి మాట్లాడుతూ ఆనాడు కాంగ్రేస్ భూస్వామ్యపెత్తందారులకు వ్యతిరేకంగా జరిగిన పోరాటంలో మచ్చా వీరయ్య, వెలగపూడి కృష్ణమూర్తిలు కీలక భూమిక పోషించి అమరులైనారని ఆయన చెప్పారు. ఈ కార్యక్రమంలో నేలకొండపల్లి పట్టణ సిపిఎం కార్యదర్శి మందడపు మురళీకృష్ణ, మండల సిపిఎం నాయకులు ఏటుకూరి రామారావు, కట్టెకోల వెంకటేశ్వర్లు, కూచిపూడి శ్రీదేవి, కూరపాటి అప్పారావు, పేర్లెస్ చారి, వల్లంచెట్ల భాస్కరరావు పాల్గొన్నారు.



## ఘనంగా ఎన్టీఆర్ వర్ధంతి వేడుకలు

*నేలకొండపల్లి, జనవరి 18 (ప్రభాతవార్త):* తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపకుడు, ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి స్వర్గీయ నందమూరి తారకరామారావు 27వ వర్ధంతి వేడుకలు బుధవారం నేలకొండపల్లి నందు మండల టిడిపి పార్టీ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఎన్టీఆర్ చిత్రపటంకు టిడిపి నాయకులు పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. అనంతరం అన్నదానం కార్యక్రమం నిర్వహించారు. అలాగే, బోదులబండ గ్రామంలో స్వర్గీయ ఎన్టీఆర్ వర్ధంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో నేలకొండపల్లి మండల టిడిపి అధ్యక్షుడు ఆరెకట్ల కొండలరావు, కార్యదర్శి నలమాసు మల్లయ్య, టిడిపి, రాష్ట్ర, మండల నాయకులు నూక హనుమంతరావు, తీగ వెంకటేశ్వర్లు, గోగినేని వెంకట సీతారామారావు, అక్కినేని నాగేశ్వరరావు, సూరపనేని రామకృష్ణ, వీసం శ్రీనివాసరావు, తలశిల రాధాకృష్ణ, కొర్లకుంట కిరణ్, మస్తాన్, గుండు వెంకట్, ఎర్ర రవి, తాటికొండ నాగేశ్వరరావు, వంకాయల పద్మ తదితరులు పాల్గొన్నారు.

## ముందస్తుగా కాంగ్రేస్, ప్రజాపంథా నేతల అరెస్ట్

*నేలకొండపల్లి, జనవరి 18 (ప్రభాతవార్త):* ఖమ్మం నగరంలో జరుగుతున్న బిఆర్ఎస్ బహిరంగసభను దృష్టిలో ఉంచుకుని ముందస్తుగా బుధవారం నేలకొండపల్లి నందు కాంగ్రేస్, యువజన కాంగ్రేస్, సిపిఐఎంఎల్ ప్రజాపంథా నాయకులను పోలీసులు అదుపులోకి తీసుకుని అరెస్టు చేసారు. పోలీసులు అరెస్ట్ చేసిన వారిలో కాంగ్రేస్ సేవాదళ్ పాలేరు నియోజకవర్గం కన్వీనర్ బచ్చలకూరి నాగరాజు, యువజన కాంగ్రేస్ జిల్లా ప్రధాన కార్యదర్శి జెర్రిపోతుల అంజనీ,

# అన్ని ఇంద్రియాల్లో నయనం ప్రధానమైనవి

**- వీడియో కాన్ఫరెన్స్‌లో కలెక్టర్ అనుదీప్**



*కొత్తగూడెం, జనవరి 18 - ప్రభాతవార్త:* అన్ని ఇంద్రియాల్లో ప్రధానమైనది నేత్రమని ప్రతీ ఒక్కరూ కంటి వెలుగు కార్యక్రమంలో ఉచిత కంటి పరీక్షలు చేయించుకొని అంధత్వం బారీ నుంచి రక్షణ పొందాలని కలెక్టర్ అనుదీప్ అన్నారు. బుధవారం కంటివెలుగు కార్యక్రమంపై వైద్యాధికారులు, మండల ప్రత్యేక అధికారులు, మున్సిపల్ అధికారులు, తహసీల్దార్లు, ఎంపీడీఓలు, ఎంపీవోలు, పంచాయతీ కార్యదర్శులతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. జిల్లాలోని 481 పంచాయతీలు, 4 మున్సిపాలిటీల్లో కంటి వెలుగు కార్యక్రమ నిర్వహణకు అన్ని ఏర్పాట్లు చేసినట్లు చెప్పారు. షెడ్యూల్ ప్రకారం ప్రతీ పంచాయతీలో ఈ కార్యక్రమం ఉంటుందని, ప్రతీ రోజు ఉదయం 9 గంటల నుంచి సాయంత్రం 4 గంటల వరకు శిబిరం ఉంటుందని, మొత్తం 48 టీములను ఏర్పాటు చేశామన్నారు. ఈ కార్యక్రమంలో డీఎంహెచ్‌వో శిరీష, డీఆర్‌డీవో మధుసూధన్ రాజు, డీపీవో రమాకాంత్, డీసీవో వెంకటేశ్వర్లు, డీఆర్‌వో అశోక్ చక్రవర్తి, ఇతర అధికారులు పాల్గొన్నారు.

# బ్యాలెట్ యూనిట్లు, కంట్రోల్ పరికరాల భద్రం

**- జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ అనుదీప్**



*కొత్తగూడెం, జనవరి 18 - ప్రభాతవార్త:* బ్యాలెట్ యూనిట్లు, కంట్రోల్ పరికరాలను స్కాన్ చేసి ఈవీఎం గోదాములో భద్రపర్చనున్నట్లు జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ అనుదీప్ అన్నారు. బుధవారం భారత ఎన్నికల సంఘం ఈసీఐఎల్ కంపెనీ నుంచి జిల్లాకు మూడు కంటైనర్లలో పంపిన బ్యాలెట్ యూనిట్లు, కంట్రోల్ యూనిట్లను రాజకీయ పార్టీల ప్రతినిధులతో నిశిత పరిశీలన చేశారు. జిల్లాకు ఎన్నికల సంఘం 1976 బ్యాలెట్ యూనిట్లు, 1543 కంట్రోల్ యూనిట్లు పంపినట్లు చెప్పారు. బ్యాలెట్ యూనిట్లు, కంట్రోల్ యూనిట్లను నిశిత పరిశీలన చేసి ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు ఎన్నికల గోదాంలో పటిష్టమైన బందోబస్తుతో భద్రపరుస్తున్నట్లు చెప్పారు. పరికరాల వివరాలను ఎన్నికల సంఘం కార్యాలయానికి నివేదిక పంపనున్నట్లు చెప్పారు. అనంతరం గోదాం పరిశీలన రిజిష్టర్‌లో సంతకం చేశారు. ఈకార్యక్రమంలో అదనపు కలెక్టర్ వెంకటేశ్వర్లు, ఎన్నికల సెక్షన్ పర్యవేక్షకులు ఎంఏ రాజు, సిబ్బంది నవీన్, బీజేపీ నుంచి రవీందర్, కాంగ్రెస్ నుంచి రాజశేఖర్, బీఎస్పీ నుంచి వీరు నాయక్, సీపీఎం నుంచి భూక్యా రమేష్‌లు పాల్గొన్నారు.

# ఆవిర్భావ సభకు భారీగా తరలిన బిఆర్ఎస్ పార్టీ శ్రేణులు



*బూర్గంపహాడ్, ప్రభాతవార్త :* టిఆర్ఎస్ పార్టీ తొలి ఆవిర్భావ సభకు మండలం నుండి భారీగా టిఆర్ఎస్ శ్రేణులు తరలివెళ్ళారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ .. సీఎం కేసిఆర్ కేవలం 8 ఏళ్ల పాలనలో సంక్షేమ అభివృద్ధిలో తెలంగాణను నెంబర్‌వన్‌గా నిలిపారని వివరించారు. మిషన్ కాకతీయ ప్రాజెక్టు నిర్మాణం, ఉచిత కరెంటు, నాణ్యతమైన విత్తనాల పంపిణీ, రైతు బంధు, రైతు బీమా వంటి పథకాల రూపకల్పన చేసి వ్యవసాయాన్ని ఒక పండుగల మార్చిన ఘనత ముఖ్యమంత్రి కేసిఆర్‌కు దక్కుతుందని అన్నారు. బడుగు బలహీన వర్గాల అభివృద్ధి బిఆర్ఎస్‌తోనే సాధ్యమని అన్నారు. ఈ కార్యక్రమంలో జడ్పీటీసీ కామిరెడ్డి శ్రీలత, పీఏసీఎస్ చైర్మన్ బిక్కసాని శ్రీనివాసరావు, బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు గోపిరెడ్డి రమణారెడ్డి, మండల వర్కింగ్ ప్రెసిడెంట్ జలగం జగదీష్, మాజీ ఎంపీటీసీ సభ్యులు వల్లూరిపల్లి వంశీకృష్ణ, సారపాక పట్టణ అధ్యక్షుడు కొనకంచి శ్రీనివాస్, పట్టణ కార్యదర్శి తిరుపతిపసోబు, మండల నాయకులు ముక్కపల్లి బాలాజీ, బిట్రా సాయిబాబా, తదితరులు పాల్గొన్నారు.

# కంటి వెలుగుపై మాక్‌డ్రిల్



*దుమ్ముగూడెం, ప్రభాతవార్త :* తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా చేపట్టిన కంటి వెలుగు కార్యక్రమాన్ని విజయవంతం చేసేందుకు పర్ణశాల పీహెచ్‌సీ వైద్యఆరోగ్యశాఖ సిబ్బంది బుధవారం మార్క్‌డ్రిల్‌ను చేపట్టారు. ఈ సందర్భంగా పర్ణశాల పీహెచ్‌సీ వైద్యాధికారులు డా.రేణుకారెడ్డి ఆధ్వర్యంలో ఇంటింటికి తిరిగి కంటి వెలుగు కార్యక్రమంపై ప్రజలకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆహ్వాన పత్రికలను ప్రజలకు అందించారు. కంటి వెలుగు కార్యక్రమంలో పాల్గొనే ప్రతి ఒక్కరూ ఆధార్‌కార్డ్ తీసుకురావాలని, ప్రజలకు తెలిపారు. గురువారం నుండి నిర్వహించే ఈ కార్యక్రమంపై పీహెచ్‌సీలో మార్క్‌డ్రిల్ నిర్వహించారు. ప్రతి ఒక్కరు కంటి వెలుగు కార్యక్రమాన్ని ఉపయోగించు కోవాలని వైద్యసిబ్బంది ప్రజలకు తెలిపారు. ఈ కార్యక్రమంలో వైద్యసిబ్బంది రామలక్ష్మి, అనసూర్య, నాగేశ్వరరావు, వెంచయ్య, నాగరాజు, రాజు, పలువురు ఏఎన్ఎంలు, ఆశావర్కర్లు పాల్గొన్నారు.



## రామయ్య సేవలో ఎల్ అండ్ టీ అధికారులు

*భద్రాచలంకల్చరల్, ప్రభాతవార్త ::* భద్రాచలం శ్రీసీతారామచంద్రస్వామి వారిని బుధవారం ఎల్ అండ్ టీ ఎగ్జిక్యూటివ్ వైస్ ప్రెసిడెంట్ అనబల్గన్ వైస్ ప్రెసిడెంట్ సురేష్‌కుమార్, హెచ్‌ఆర్ సౌత్ హెడ్స్ రవికుమార్, హనుమంతరావు, అభయ్‌లు దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం శ్రీగాయత్రి త్రిశక్తి పీఠం నందు దర్శించుకున్నారు. వీరికి శ్రీగాయత్రి త్రిశక్తి పీఠం నిర్వాహకులు కే.వి.సుబ్రహ్మణ్యశర్మ, విశ్వతేజశర్మ ఘనస్వాగతం పలికారు. ముందుగా మాత సన్నిధానంలో గోపూజ, అమ్మవార్లకు ప్రత్యేక పూజలు నిర్వహించారు. కోటి రుద్రాక్షలు వేసి మహా శివలింగసావిత్రి వారికి రుద్రాక్షలు సమర్పించారు. ఆలయ వ్యవస్థాపకులు కే.వి.సుబ్రహ్మణ్యశర్మ తదితరులు పాల్గొన్నారు.

## కమనీయం .. రమణీయం .. రామయ్య కళ్యాణం



*భద్రాచలంకల్చరల్ ప్రభాతవార్త :* భద్రాచలం శ్రీసీతారామచంద్రస్వామి వారి దేవస్థానంలో భద్రాద్రి రామయ్య కళ్యాణం కన్నులపండువగా సాగింది. ఉదయమే పవిత్ర గోదావరి నది నుండి జలాలను మేలతాళాలు, మంగళవాయిద్యాలు, వేదమంత్రాల నడుమ ప్రధాన ఆలయానికి తీసుకున వచ్చి స్వామి వారి మూలవరులకు అభిషేకం నిర్వహించారు. ప్రత్యేక పూజలు అనంతరం స్వామివారి కళ్యాణ మూర్తులను బేడా మండపానికి భక్తుల జయజయ ధ్వానాల నడుమ తీసుకుని వచ్చారు. ముందుగా భద్రాద్రి దివ్యక్షేత్ర మహాత్యాన్ని భక్తులకు అర్చక స్వాములు తెలిపిన అనంతరం కళ్యాణ తంతు ప్రారంభించారు. ఈ సందర్భంగా తొలుత విశ్వక్సేన ఆరాధన, పుణ్యాహవాచన జరిపి కళ్యాణ తంతును కన్నుల పండువగా నిర్వహించారు. అనేక మంది దంపతులు ఈ కళ్యాణంలో పాల్గొని తరించారు. కళ్యాణం అనంతరం భక్తులకు స్వామి వారి నూతన వస్త్రాలు, అక్షతలు, ప్రసాదం వితరణగావించారు.

## నేడు రామయ్య సన్నిధిలో విశ్వరూపసేవ

*భద్రాచలంకల్చరల్, ప్రభాతవార్త :* వైకుంఠ ఏకాదశి అధ్యయనోత్సవాలలో భాగంగా 2022 -23లో భాగంగా గురువారం సాయంత్రం 6 గంటల నుండి భద్రాచలం శ్రీసీతారామచంద్రస్వామి వారి దేవస్థానం ప్రాంగణంలోని నిత్యకళ్యాణమండపం వద్ద సర్వ దేవతాలంకరణ (విశ్వరూప సేవ) అత్యంత వైభవంగా నిర్వహించబడునని వైదిక కమిటీ బుధవారం ఒక ప్రకటనలో తెలియజేశారు. కావున యావన్మంది భక్తులు సదరు కార్యక్రమం నందు పాల్గొని శ్రీస్వామి వారి కృపకు పాత్రులు కావాల్సిందిగా సూచించారు. భక్తులు వారి గోత్ర నామాలతో శ్రీస్వామి వారికి ప్రత్యేక పూజ జరపించదలచుకున్న వారి సౌకర్యార్థం రూ.1,500లు ఉభయం టిక్కెట్స్ ఏర్పాటు చేయడం జరిగిందని, ఈ సదవకాశాన్ని సద్వినియోగపరుచుకుని శ్రీస్వామి వారి ఆశీస్సులు పొందాల్సిందిగా తెలియజేశారు.